WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 284, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 28- డిసెంబర్ - 2024

## మన్మోహన్ సింగ్ కన్నుమూసింది ఈ ప్రమాదకర అనారోగ్య సమస్యతోనే



శ్వాసకోశ వ్యాధితో బాధపడిన మన్మోహన్ సింగ్ ఈ మధ్యకాలంలో పలు హాస్పిటల్స్‌ను సందర్శించి చెకప్‌లు చేయించుకున్న మాజీ ప్రధాని

గురువారం కూడా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది

అకస్మాత్తుగా స్పృహ తప్పడంతో ఎయిమ్స్‌కు తరలించిన కుటుంబ సభ్యులు

## బాబోయ్.. అల్పపీడనం ముప్పు వీడనే లేదు.. ఈ లోపే



అమరావతి : బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలహీనపడింది. అల్ప పీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అనగా దక్షిణ ఆంధ్రప్రదేశ్-ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి మిగతా..2లో

## కొరడాతో కొట్టుకున్న బీజేపీ రాష్ట్ర చీఫ్ అన్నామలై..



అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటన

ఈ ఘటనపై డీఎంకే ప్రభుత్వ తీరును నిరసిస్తూ అన్నామలై వినూత్న నిరసన

చొక్కా విప్పి కొరడాతో ఆరుసార్లు కొట్టుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

డీఎంకేను గద్దె దించేవరకూ చెప్పులు కూడా వేసుకోనని శపథం

## విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు.. చంద్రబాబుపై పెద్దిరెడ్డి ఫైర్




- రూ. 15,485 కోట్ల భారం మోపారంటూ వైసీపీ మండిపాటు
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారన్న పెద్దిరెడ్డి
- ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

## నవ భారత రూపశిల్పి ఇకలేరు



- వృద్దాప్య సంబంధిత కారణాలతో ఆయన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు
- మన్మోహన్ సింగ్ మృతికి ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖులందరూ నివాళులు



- పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు
- 1976-1980 మధ్య మన్మోహన్ సింగ్ అనేక కీలక పదవులు చేపట్టారు.
- భారతదేశానికి 14వ ప్రధానమంత్రిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్..

న్యూఢిల్లీ : మాజీ ప్రధాని, కాంగ్రెస్ కురువృద్ధుడు మన్మోహన్ సింగ్(92) గురువారం ఢిల్లీ లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లోతుది శ్వాస విడిచారు. 2లో

## దేశానికి దశదిశ చూపిన ప్రధాని.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనదే..!



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో మిగతా..2లో

## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు



- ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు
- మన్మోహన్ కు నివాళి అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం
- దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు మిగతా..2లో

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



ఢిల్లీకి చేరుకొని నేరుగా మన్మోహన్ సింగ్ నివాసానికి సీఎం

మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ సీఎం

మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళు లర్పించిన ఢిల్లీ సీఎం అతిశీ, కేజ్రీవాల్

# దేశం గొప్ప భూమిపుత్రున్ని కోల్పోయింది: సీఎం రేవంత్

## తన రాజకీయ, ప్రజా జీవితంలో ఔన్నత్యాన్ని ప్రదర్శించిన భూమి పుత్రుడిని దేశం కోల్పోయింది

'దేశంలోనే గొప్ప ఆర్థిక వేత్త, నాయకుడు, సంస్కరణవాది, అన్నిటికంటే మించి మానవతావాది మన్మోహన్ సింగ్ ఇకలేరు

దేశానికి మన్మోహన్ చేసిన కృషి, అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుంది

2లో

భారత ప్రధానిగా మన్మోహన్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం

పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు



హైదరాబాద్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ మేరకు గురువారం రాత్రి 'ఎక్స్'వేదికగా ఆయన ట్వీట్ చేశారు. 'దేశంలోనే గొప్ప ఆర్థిక వేత్త, నాయకుడు, సంస్కరణవాది, అన్నిటికంటే మించి మానవతావాది మన్మోహన్ సింగ్ ఇకలేరు. ధర్మానికి ప్రతీకగా, నిష్కలంకమైన సమగ్రత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన మన్మోహన్ నవభారత నిర్మాతల్లో ఒకరు. తన రాజకీయ, ప్రజా జీవితంలో ఔన్నత్యాన్ని ప్రదర్శించిన భూమి పుత్రుడిని దేశం కోల్పోయింది. మన్మోహన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను'అని ట్వీట్‌లో రేవంత్ పేర్కొన్నారు.

దేశానికి తీరని లోటు: డిప్యూటీ సీఎం భట్టి

మన్మోహన్ సింగ్ మరణం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతాపం తెలిపారు. దూరదృష్టి గల నాయకుడు, మిగతా..2లో

## ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం... కేటీఆర్ అరెస్టుపై కోర్టు కీలక ఆదేశాలు!



- కేటీఆర్ క్వాష్ పిటిషన్ పై ఇవాళ మరోసారి విచారణ
- ఈ నెల 31 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించిన కోర్టు
- కౌంటర్ దాఖలు చేసిన ఏసీబీ

హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మధ్యంతర బెయిల్ ను మిగతా..2లో

# నిజాయితీ, నిరాడంబర, సరళతకు ప్రతిబింబం..

# మన్మోహన్ సింగ్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ

- ఆయనకు నివాళు లర్పించేందుకు దేశవ్యాప్తంగా పలువురు సీనియర్ నేతలు ఢిల్లీకి
- మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ప్రధాని మోదీ
- డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం ఆయన నిజాయితీకి, సరళతకు అద్దం పడుతుంది
- కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుంచి ఎదిగిన డాక్టర్ మన్మోహన్ ప్రతి వ్యక్తితో ఎప్పుడూ టచ్ లో ఉండేవారని ప్రధాని మోదీ



దేశాభివృద్ధిలో డా. మన్మోహన్ సింగ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు ప్రధాని మోదీ. ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వీడియో చూడండి.. ఒక ఉన్నతమైన వ్యక్తిగా, ఆర్థికవేత్తగా, సంస్కరణల పట్ల అంకితభావంతో ఉన్న నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని మోదీ అన్నారు.

న్యూఢిల్లీ : దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. ఆయనకు నివాళు లర్పించేందుకు దేశవ్యాప్తంగా పలువురు సీనియర్ నేతలు ఢిల్లీకి తరలి వస్తు న్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా పలు వురు నేతలు ఆయనకు నివాళు లర్పించారు. మోదీ మంత్రివర్గంలో కూడా ఆయనకు నివాళులు అర్పించారు.

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: కవిత



బీసీ రిజర్వేషన్లపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్

బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్న

బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని మాట తప్పారని విమర్శ

## మన్మోహన్ సింగ్ కన్నుమూసింది
# ఈ ప్రమాదకర అనారోగ్య సమస్యతోనే

న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 92 ఏళ్ల వయసులో గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. రాత్రి 9.51 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారని ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ప్రకటించారు. వయో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఇంట్లో ఒక్కసారిగా స్పృహ తప్పారని, రాత్రి 8.06 గంటల సమయంలో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదని హెల్త్ బులిటెన్‌లో వైద్యులు వివరించారు.అయితే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పలు వృద్ధాప్య సమస్యలతో పాటు ప్రమాదకరమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడ్డారు. ఈ వ్యాధికి చికిత్స కోసం ఈ మధ్య ఆయన పలు హాస్పిటల్స్‌ను సందర్శించి చెకప్‌లు చేయించుకున్నారు. గురువారం కూడా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకావడంతో అత్యంత క్రిటికల్ పరిస్థితిలో ఢిల్లీ ఎయిమ్స్‌లో ఆయనను చేర్పించారు. వైద్యులు ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు.కాగా, శ్వాసకోశ వ్యాధి ఊపిరితిత్తులతో పాటు శ్వాస వ్యవస్థలో ఇతర భాగాలపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతుంది. ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. వాయు కాలుష్యం, ధూమపానం, ఇన్ఫెక్షన్లు ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

# బాబోయ్.. అల్పపీడనం ముప్పు వీడనే లేదు.. ఈ లోపే

మొదటి పేజి తరువాయి

1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్న ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని వెల్లడించారు. నెల్లూరు, ప్రకాశం సహా దక్షిణ కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు.. అనంతపురం, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు జిల్లాలతో సహా రాయలసీమలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. అల్పపీడన ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు అధికారులు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే ప్రధాన పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రానున్న రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %×వీణ% కోరింది. విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారిణి సుధావల్లి మీడియాతో మాట్లాడుతూ రానున్న రెండు రోజులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నందున, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఆమె పౌరులను కోరారు. మరోవైపు తెలంగాణలోను శుక్రవారం, శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులతోపాటు, వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతలు గాలులు వీస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. దీంతో, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# కొరడాతో కొట్టుకున్న బీజేపీ రాష్ట్ర చీఫ్ అన్నామలై..

న్యూఢిల్లీ : తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కొరడాతో కొట్టుకున్నారు. ఇటీవల అన్నా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటనపై డీఎంకే ప్రభుత్వ తీరుతీరును నిరసిస్తూ ఆయన ఇలా చేశారు. చొక్కా విప్పి కొరడాతో ఆరుసార్లు కొట్టుకున్నారు. శుక్రవారం ఉదయం తన నివాసం ముందు చేసిన ఈ వినూత్న నిరసన తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు డీఎంకేను గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనంటూ అన్నామలై గురువారం నాడు మీడియా సమావేశంలో శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో అన్నామలై మాట్లాడుతూ.. రాష్ట్రంలో పిల్లలు, స్త్రీలకు భద్రత లేదన్నారు. యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి డీఎంకే వ్యక్తేనని ఆరోపించారు. అందుకే డీఎంకేను అధికారం నుంచి దించేవరకూ చెప్పులు కూడా వేసుకోనని శపథం చేశారు. అలాగే శుక్రవారం నుంచి 48 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానన్నారు. తన ఇంటి ముందు ఆరు కొరడా దెబ్బలు కూడా కొట్టుకుంటానని పేర్కొన్నారు. చెప్పినట్టే ఇవాళ అన్నామలై కొరడాతో కొట్టుకున్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై
# రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు.. చంద్రబాబుపై పెద్దిరెడ్డి ఫైర్

అమరావతి : విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ. 15,485 కోట్ల భారం మోపారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో మాట్లాడుతూ... విద్యుత్ బిల్లుల బాదుడుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని... ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోగా... రూ. 15,485 కోట్ల బాదుడుకి చంద్రబాబు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# దేశానికి దశదిశ చూపిన ప్రధాని.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనదే..!

మొదటి పేజి తరువాయి

ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానిగా పని చేసినప్పుడు ఆయనను మౌనమునిగా ప్రతిపక్షాలు విమర్శించేవి. మౌనంగా ఉంటూనే పదేళ్లపాటు దేశాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుంది. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపతాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.ఎ

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత
# ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: కవిత



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. బీసీల జనాభా ఎంతో తెలియకుండానే హామీ ఎలా ఇచ్చారని నిలదీశారు. జనాభాలో సగానికి పైగా బీసీలు ఉన్నారని, మరి 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ఎలా? అన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని హెచ్చరించారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామన్నారు. కనీసం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అయినా ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. లేదంటే బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చే వరకు ఆగాలన్నారు. బీసీ జనాభా ఎంతో వెల్లడించాకే ఎన్నికలపై ఆలోచన చేయాలని సూచించారు. బీసీలకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

మొదటి పేజి తరువాయి

వృద్ధాప్య సంబంధిత కారణాలతో ఆయన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మన్మోహన్ సింగ్ మృతికి ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖులందరూ నివాళులు అర్పించారు. భారతదేశానికి 14వ ప్రధానమంత్రిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా గుర్తింపు పొందారు. పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు. ఆ సమయంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఇక 2004లో నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేట్టారు. దాదాపు దశాబ్దం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. మే 22, 2004న ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సింగ్.. మే 26, 2014 వరకు వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో బాధ్యతలు చేపట్టారు. మొత్తం 3,656 రోజుల పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వానికి నాయకత్వం వహించి, అత్యధిక కాలం పనిచేసిన మూడో ప్రధానిగా నిలిచారు. సెప్టెంబర్ 26, 1932న పశ్చిమ పంజాబ్‌లోని గాహ్ గ్రామంలో(ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) జన్మించిన మన్మోహన్ సింగ్.. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ చేశారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. సింగ్ ప్రభుత్వ సేవలో సుదీర్ఘమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 1971లో విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖకు ఆర్థిక సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1976 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1976-



1980 మధ్య మన్మోహన్ సింగ్ అనేక కీలక పదవులు చేపట్టారు. వీటిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ డైరెక్టర్‌గా, మనీలాలోని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి ప్రత్యామ్నాయ గవర్నర్, ఆల్టర్నేట్‌గా ఉన్నారు. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి గవర్నర్‌గా.. అలాగే ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగా.. అటామిక్ ఎనర్జీ కమిషన్, స్పేస్ కమిషన్ రెండింటిలోనూ సభ్యుడు(ఫైనాన్స్) గా కూడా పదవులు చేపట్టారు మన్మోహన్ సింగ్.

## నిజాయితీ, నిరాడంబర, సరళతకు ప్రతిబింబం..
# మన్మోహన్ సింగ్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ప్రధాని మోదీ అన్నారు. ఒక వ్యక్తి లేమిని అధిగమించి, పోరాడి విజయాన్ని ఎలా సాధించవచ్చో డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం ఎల్లప్పుడూ పాఠాన్ని నేర్పుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఆ దేశ విభజన కాలంలో ఎన్నో నష్టాలను చవిచూసి భారత్‌కు వచ్చి, ఇక్కడి జీవితంలోని ప్రతి రంగంలోనూ విజయాలు సాధించడం మాములు విషయం కాదన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం ఆయన నిజాయితీకి, సరళతకు అద్దం పడుతుందని అన్నారు. ఆయన ఎంపీగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. దేశాభివృద్ధిలో డా. మన్మోహన్ సింగ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు ప్రధాని మోదీ. ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వీడియో చూడండి.. ఒక ఉన్నతమైన వ్యక్తిగా, ఆర్థికవేత్తగా, సంస్కరణల పట్ల అంకితభావంతో ఉన్న నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని మోదీ అన్నారు. ఆర్థికవేత్తగా భారత ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో సేవలందించారు. అతను సవాలు సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత్రను పోషించారు. మాజీ ప్రధాని భారతరత్న నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టిన కొత్త ఆర్థిక వ్యవస్థకు బాటలు వేశారని ప్రధాని మోదీ అన్నారు. ప్రధానిగా దేశాభివృద్ధికి, ప్రగతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుంచి ఎదిగిన డాక్టర్ మన్మోహన్ ప్రతి వ్యక్తితో ఎప్పుడూ టచ్ లో ఉండేవారని ప్రధాని మోదీ అన్నారు. అందరికీ సులభంగా అందుబాటులో ఉండేవారన్నారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జాతీయ, అంతర్జాతీయ అంశాలపై మన్మోహన్ సింగ్‌తో ఓపెన్ మైండ్‌తో చర్చించానని మోదీ తెలిపారు. ఢిల్లీకి వచ్చిన తర్వాత అప్పుడప్పుడు ఆయనతో మాట్లాడటం, కలిసేవాళ్ళం. అతని పుట్టినరోజు అయినప్పుడు అతనితో మాట్లాడానని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజల పట్ల, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ఎప్పుడూ గౌరవంగానే చూస్తానని ప్రధాన మంత్రి అన్నారు. అతని జీవితం అతని నిజాయితీ, సరళతకు ప్రతిబింబం. ఆయన అసాధారణ పార్లమెంటేరియన్. అతని వినయం, సౌమ్యత, తెలివితేటలు అతని పార్లమెంటరీ జీవితానికి ముఖ్య లక్షణంగా మారాయన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో రాజ్యసభలో తన పదవీకాలం ముగిసినప్పుడు నాకు గుర్తుందని మోదీ అన్నారు. ఎంపీగా ఆయన అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సెషన్ సమయంలో, అతను ముఖ్యమైన సందర్భాలలో వీల్ చైర్‌లో వచ్చి తన పార్లమెంటరీ విధులను నిర్వర్తించేవారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థల నుండి విద్యను పొందినప్పటికీ, ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులను కలిగి ఉన్నప్పటికీ, అతను తన నిరాడంబరమైన నేపథ్యం విలువలను ఎప్పుడూ మరచిపోలేనిదన్నారు ప్రధాని మోదీ.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి
# నివాళులర్పించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈరోజు ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేవంత్ రెడ్డి ఈరోజే హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారు. మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీ సీఎం అతిశీ, మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఎ

## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి
# నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

## ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం...
# కేటీఆర్ అరెస్టుపై కోర్టు కీలక ఆదేశాలు!

మొదటి పేజి తరువాయి



తెలంగాణ హైకోర్టు మరో రోజు పాటు పొడిగించింది. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై శుక్రవారం నాడు తెలంగాణ హైకోర్టు విచారించింది. ఈ నెల 21న కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ పై డిసెంబరు 30 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఏసీబీని ఇంతకుముందు ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. దీంతో ఇవాళ ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు ఈ నెల 31 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.

కౌంటర్ దాఖలు చేసిన ఏసీబీ

ఈ కేసులో హైకోర్టులో ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని ఇచ్చిన ఆదేశాలను ఎత్తివేయాలని కోరుతూ మరో పిటిషన్ ను వేశారు. ఈ పిటిషన్ పై విచారణను కోర్టు డిసెంబర్ 31కి వాయిదా వేసింది. ఈ కేసులో కేటీఆర్ ను విచారించాలని ఏసీబీ కోరుతోంది. ఈ దశలో ఆయనకు బెయిల్ మంజూరు చేసినా, ఆయనకు ఎలాంటి రిలీఫ్ ఇచ్చినా విచారణకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని ఆ పిటిషన్ లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ కారణంతో కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దనే ఆదేశాలను ఎత్తివేయాలని కోరారు.

# దేశం గొప్ప భూమిపుత్రున్ని కోల్పోయింది: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నా రు. దేశానికి మన్మోహన్ చేసిన కృషి, అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు.

**ఉద్యమాన్ని అర్థం చేసుకున్నారు: కేసీఆర్**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. 'పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ. భారత ప్రధానిగా మన్మోహన్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం. తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మన్మోహన్ సింగ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'అని కేసీఆర్ పేర్కొన్నారు.

**మన్మోహన్ పాత్రను దేశం మర్చిపోదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. 'ఆర్బీఐ గవర్నర్ గా, ప్రణాళికా సంఘంలో కీలక బాధ్యతల్లో, యూ జీసీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక శాఖమంత్రిగా మన్మోహన్ దేశానికి వన్నెతీసుకొచ్చారు. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో మన్మోహన్ పోషించిన పా త్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఆయన మరణం దేశానికి తీరని లోటు'అని పేర్కొన్నారు.

**ఆధునిక భారత నిశ్శబ్ద నిర్మాత : కేటీఆర్**

'ఆధునిక భారత నిశ్శబ్ద నిర్మాత, దూర దృష్టి గల నేత, మేధావి, అద్భుతమైన మానవతావాది మన్మోహన్ సింగ్. చరిత్ర పుటల్లో వారి కీర్తి ఎల్లప్పుడూ అజరామరంగా నిలిచిపోతుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులు, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతి'



**దేశ ప్రగతిలో కీలక భూమిక: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ మొదట పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా సంస్కరణలను అమలుచేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారు. 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు. మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

పలువురు నేతల సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపాన్ని తెలియజేశారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

# అఖిల భారత మాల సంఘాల జేఏసీ




విజయవాడ (శుభోదయం న్యూస్) : అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ ఐ ఆర్ ఎస్ఆధ్వర్యంలో.....శుక్రవారం నాడు విజయవాడ నడిబొడ్డులో పిడబ్ల్యుడి గ్రౌండ్లో ఉన్నటువంటి అంబేద్కర్ గారి సామాజిక న్యాయ శిల్పం ప్రాంగణంలో పెట్టిన డ్వాక్రా బజార్ను ఎత్తివేయాలని ,అదేవిధంగా పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమీషా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మరియు ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని నిరసన చేయడం జరిగింది. ఈ నిరసనలో జేఏసీ వైస్ చైర్మన్ గుర్రం రామారావు, పరసా సురేష్ ,మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్, బొనిగల ప్రదీన్ , కాంతారావు మరియు కొండలరావు తదుతరి జేఏసీ నాయకులు కార్యకర్తలు మరియు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ఈ నిరసనలో పాల్గొనడం జరిగింది.

## ప్రధానమంత్రి బాల పురస్కర్

### అవార్డు గెలుచుకున్న మంగళగిరి స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సి రాజ్.....







విజయవాడ, (శుభోదయం న్యూస్): ప్రధానమంత్రి బాల పురస్కర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది...నిన్న ఢిల్లీ రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్మ చేతులమీదుగా మెడల్ తీసుకున్నాను...ఇంతటి గొప్ప విజయాన్ని అందుకోవడానికి సహకరించిన కోచ్ సింహాద్రి కి, నా తల్లిదండ్రులకు పాదాభివందనాలు....తనకు ప్రోత్సాహం కలిగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు...విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానమంత్రి బాల పురస్కర్ అవార్డు గెలుచుకున్న మంగళగిరి స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సి రాజ్.....

## రైతు సమస్యలు వినిపించాలని పరిగి నుండి మంగళగిరి వరకు ఎడ్ల బండిపై రైతు వినూత్న ప్రయోగం



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర. (శుభోదయం న్యూస్): రాయల సీమ ప్రాంతంలో రైతులు పడుతున్న ఇబ్బందులను రైతాంగ సమస్యలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ అన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకుని వెళ్ళాలనే ఒక దృఢ సంకల్పంతో శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజక వర్గం,పరిగి మండలం నుంచి ఎడ్లబండిపై 45 రోజుల పాటు ప్రయాణం చేసి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ గారిని కలిసి రైతులు పడుతున్న బాధలను విన్నవించడం జరిగిందని నవీన్ అనే యువరైతు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు రాష్ట్రంలో రైతులు బాగుండాలని వ్యవసాయం అభివృద్ధి చెందాలని కోరుకొనే ప్రజా నాయకులు అందుకే గతంలో పవన్ కళ్యాణ్ గారు దేశంలోనే అత్యంత కరువు జిల్లాగా ఉన్నటువంటి ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచే కౌలురైతు భరోసాయాత్రను ప్రారంభించారని పంటలు పండక తీసుకున్న అప్పులకు వడ్డీలకు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాలకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అదే స్ఫూర్తితో ఈ యువరైతు చేసిన ఈ మహా సంకల్పానికి కదిరి జనసేన పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ పొరకల , రఘునాథ రెడ్డి , భాస్కర్ , తదితరులు యువరైతు నవీన్ చేసిన ఈ గొప్పకార్యానికి అభినందనలు తెలిపారు.

## కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షాను భర్తరఫ్ చేయాలని నిరసన




కావలి (శుభోదయం న్యూస్) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షాను భర్త రఫ్ చేయాలని కోరుతూ దళిత బహుజన మైనారిటీ వామపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన జరిగింది.ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన అమిత్ షాను తక్షణమే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా, భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తున్న పాలకులు ఆ రాజ్యాంగ నిర్మాతనే అవమానిస్తూ మాట్లాడడం విచారకరమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా కాలంగా రాజ్యాంగం మీద దాడి చేస్తుందని, రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని స్ఫూర్తిని దెబ్బతీయడానికి అనేక కుటిలయత్నాలు చేస్తుందని అన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతినీ అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగమే నేటి అమిత్ షా వ్యాఖ్యలని అన్నారు. రాజ్యాంగం దేశ ప్రజలందరికీ హక్కులు విధులు రక్షణ కల్పిస్తే, మనుస్మృతి కులం వివక్షను, మత వివక్షను, స్త్రీని బానిసగా చూసే విధానాలను కల్పిస్తుందని ఇది నేటి ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి మధ్యయుగాల నాటికి దేశాన్ని తీసుకుపోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు.దేశంలో ప్రజలందరూ రాజ్యాంగ రక్షణ కోసం, రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగింపు కోసం పాటుపడాలని బిజెపి ప్రభుత్వ మత ఉన్మాదాన్ని ఎదిరించాలని అన్నారు.పై కార్యక్రమంలో ఆనంద్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, ప్రసన్నాంజనేయులు, బాలకృష్ణ, కరవది భాస్కర్ పసుపులేటి పెంచలయ్య, మాల్యాద్రి, కే నాగరాజు, బరిచేపల్లి వెంకటేశ్వర్లు, ఎల్ శ్యామల, ఎస్ మల్లీ, చిన్ని వరప్రసాద్, ప్రభాకర్, ఎస్ కే జిలాని, సిరాజ్, సంషు, అయూబ్, చాంద్ పాషా, జెపి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, సుకుమార్, తదితరులు ఉన్నారు

# విద్యుత్ ఛార్జీలు పెంపుపై వైఎస్సార్‌సీపీ నిరసన




కావలి (శుభోదయం న్యూస్) : వైసిపిరాష్ట్రకమిటిపిలుపుమేరకు కావలినియోజకవర్గం వైయస్ఆర్సిపిఇన్చార్జ్ రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డిఆదేశాలతోవిద్యుత్ ఛార్జీలుభారీగాపెంచి ప్రజలపై భారంమోపిన సీఎంచంద్రబాబుపాలనకువ్యతిరేకంగా కావలిలోవైఎస్సార్‌సీపీనాయకులు, కార్యక్తలుశుక్రవారంపెద్దఎత్తుననిరసన కార్యక్రమాన్నిచేపట్టారు. పట్టణంలోనిట్రంక్‌రోడ్డులోఉన్నబాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులు అర్పించినఅనంతరంర్యాలీగా విద్యుత్‌శాఖ ఈఈ కార్యాలయానికి చేరుకొనినిరసనవ్యక్తంచేశారు.పెంచిన విద్యుత్‌ఛార్జీలనువెంటనేతగ్గించాలని వినతిపత్రాన్నిఅందజేశారు. పై కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డిశివకుమార్‌రెడ్డి, కనమర్లపూడివెంకటనారాయణ, పందిటికామరాజు, గుర్రంవెంకటేశ్వర్లు (జీవీ), వైసిపినాయకులు, కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు 5 వేలు ఆర్థిక సహాయం చేసిన పాల్యం సుధాకర్



తనకల్లు, మండల రిపోర్టర్. రవీంద్ర (శుభోదయం న్యూస్) : కదిరి మండలం చిగురుమాను తాండాకు చెందిన మూడే సాలిబాయ్ హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన వార్త తెలిసినదే.ఈ వార్త తెలుసుకున్న బెంగళూరుకు చెందిన పాల్యం సుధాకర్. 5000/- రూపాయలను ఆ కుటుంబానికి అందజేయడం జరిగినది. పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసిన పాలెం సుధాకర్ కు ఆ కుటుంబం కృతజ్ఞలు తెలిపారు.

## డిస్ప్లే డివైస్ ఫీ కమిటీ ప్రత్యేక సమావేశం




ఎన్టీఆర్ జిల్లా: (శుభోదయం న్యూస్) : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో శుక్రవారం ఉదయం డిస్ప్లే డివైస్ ఫీ కమిటీ సభ్యులలు ఏజెన్సీ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ప్లే డివైసెస్ తో సంబంధం ఉన్న ఏజెన్సీలను వారు శుక్రవారం జరిగే సమావేశంలో పాల్గొనవలసిందిగా వారికి నోటు పంపగా వారు ఈ సమావేశానికి హాజరయ్యారు. మొత్తం 28 డిస్ప్లే డివైసెస్ సంబంధించిన ఏజెన్సీలు ఉండగా అందులో ఎనిమిది ఏజెన్సీలు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారికి పర్మిషన్ లెటర్, ట్రేడ్ లైసెన్స్, వారు నగర పాలక సంస్థకు పెట్టుకున్న అర్జీలు పరిశీలించారు. నగరపాలక సంస్థకు వారు కట్టవలసిన చెల్లింపులు ఎప్పటి వరకు కడతారు వాటికి ఉన్నవాళ్లకి ఇబ్బందులు ఏంటి అన్న వాటి విషయాలపై చర్చించారు. రాని ఏజెన్సీలకు మరొకసారి సమాచారాన్ని అందచేయాలని టోన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. డిస్ప్లే ఫీ కమిటీ హెడ్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, కన్వీనర్ చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, సభ్యులు జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, ఇతర టౌన్ ప్లానింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్లంలో తడిసి ముద్దయిన ఎండు మిర్చి రైతు రాంబాబు లబోదిబో మంటు రోదన



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):రైతు రాంబాబు కొడుకు బుజ్జి పండించిన ఉంచిన ఎండుమిర్చి మూడురోజుల నుండి ఎడతెరపి లేకుండగా కురిసిన తుఫానుకు ఎండుమిర్చి తడిసి భూజుపట్టి వారిని నిండుగా ముంచింది ,..... యర్రగొండపాలెం మండలం నర్సాయిపాలెం దాపుపొలంలో నివాసముంటున్న రాంబాబు తాను తన కుటుంబం ఆరుగాలం కష్టపడి కోసి మార్కెటుకు తరలించేందుకు పొలంలో ఉంచిన ఎండు మిర్చి తడిసి ముద్దయింది , ఎండలుంటే గుంటూరు మార్కెటు తరలించాలని కల్లంలో ఉంచిన ఎండుమిర్చి ఆకాల తుఫానుకు కురిసిన జల్లుల వర్షం తో తడిసిన ఎండుమిర్చి ముద్దయిందని దానికి తోడు మూడురోజులుగా కురుస్తున్న వర్షానికి ఎండు మిర్చి భూజు పట్టిందని , వానతగ్గి ఎండలుకాస్తే ఎండ బెట్టుకునే అవకాశముందని, తడిసి భూజు పట్టిన ఎండుమిర్చిని తిరిగి వాడుకునే వీలు కూడా లేదంటూ రైతు రాంబాబు ఆయన కూమారుడు బుజ్జి ఆవేదన వ్యక్తం చేశారు... వాన తెరపి ఇచ్చి గాలి వీచి ఎండలు కాస్తే రెండురోజులు ఆరబెట్టుకొని మార్కెట్‌కు తరలించే వీలుంటుందని లేక పోతే మిర్చి పూర్తిగా పాడైయిపోయి రంగు మారితే మార్కెట్ లో ధరపలకదని రోదిస్తున్నారు ..... బాగాపండిన మిర్చితో పెట్టుబడులు వెళ్ళి కాస్తోకుస్తో మిగుదల ఉంటుందని అశించిన రైతుకు తుఫాను రైతు ఆశలపై నీళ్ళుచల్లిందని చుట్టు పక్కలరైతులు తెలుపు తున్నారు ,ప్రభుత్వం స్పందించి తడిసి భూజు పట్టిన మిర్చిని కూడ గోనుగోలు చెయాలని కోరారు ,...ప్రభుత్వం కోళ్ళకు ,కుక్కలకు ,గొర్రెలకు సబ్సిడిపై అదించే గోకులం షెడ్డులు పొలాలో జీవనం చెస్తు పంటలు పండించే రైతులకు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండగా ప్రతిరైతుకు తన పొలంలో షెడ్డువేసుకునేందు గోకులం షెడ్డులను ప్రభుత్వం రైతులకు సబ్సిడిపై మంజూరు చేయలని వారు కోరారు.

# కదం తొక్కిన కనిగిరి వైసీపీ సైన్యం - ఇంచార్జ్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వైసిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని కోరుతూ వైసిపి పోరుబాట నిరసన ర్యాలీ కార్యక్రమం కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు విద్యుత్ వినియోగదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ముందుగ కనిగిరి పామూరు బస్టాండ్ నుండి ఎలక్ట్రికల్ డి ఈ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పెంచిన చార్జీలను తగ్గించాలని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను




అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు అనంతరం కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఏఈ గారికి వినతి పత్రం అందజేశారు అనంతరం మీడియాతో ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలంలో సుమారు 15 వేల కోట్ల పైచిలుకు విద్యుత్ ద్వారాన్ని ప్రజలపై మోపిందని అన్నారు అతి త్వరలో రిజిస్ట్రేషన్ చార్జీలను సైతం పెంచబోతున్నామని కూటమి ప్రభుత్వం తెలిపిందని అన్నారు ప్రజలపై భారం మోపి ప్రభుత్వాన్ని నడపడం ఎంతవరకు సబవని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం మర్చిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు ఇకనైనా కూటమి ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి,కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్ ,పామూరు మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయ్ భాస్కర్ రెడ్డి,పీసి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, పామూరు జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సిఎస్పురం నాయకులు మేకల బాలు, దేవరాజు,ఎంపీటీసీ పెద్దన్న, హెచ్ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,గురు ప్రసాద్, కనిగిరి మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రసూల్ డాక్టర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి, మైనారిటీ నాయకులు జిలానీ, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్, సర్పంచులు, ఎంపీటీసీలు,మహిళా నాయకులు నాగమణి నాగూర్బి భారతి తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఆర్థిక సంస్కరణల సారధి, మచ్చ లేని రాజనీతిజ్ఞుడు,గొప్ప మేధావి, భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణాన్ని చింతిస్తూ కనిగిరి పామూరు బస్టాండ్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు నియోజకవర్గ వైసీపీ శ్రేణులు ఈ సందర్భంగా దేశానికీ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## కారుమంచిలో జరిగిన రెవెన్యూ సదస్సు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు టంగుటూరు మండల రెవెన్యూ అధికారి జి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని రెవెన్యూ సమస్యలను అర్జీదారులు అర్జీలు సమర్పించి రసీదు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నందయ్య, ఆర్ఐ హనుమంతరావు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఈదర ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ గ్రామ రెవెన్యూ సదస్సుల కార్యక్రమం చాలా అభినందనీయమని కనుక ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ రెవెన్యూ సమస్యలను




సత్వరమే పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి మేడికొండ రవీంద్ర స్థానిక వీఆర్వో శ్రీమతి దోనెంపూడి మల్లీశ్వరి, విఎస్ స్వర్ణ ప్రభుదేవ, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు, రైతు నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా ప్రజల నుండి 24 అప్లికేషన్లు ఫిర్యాదుల రూపంలో తమకు అందాయని ఒక ప్రశ్నకు సమాధానంగా మండల రెవెన్యూ సిబ్బంది తెలియజేయడం జరిగింది.

## జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 99వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం



కావలి,(శుభోదయంన్యూస్)శుక్రవారంహైదరాబాద్ లోజాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 99వ వార్షిక అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది.దీనిలోభాగంగా కావలిఇండియన్ మెడికల్ అసోసియేషన్జాతీయ ఐఎంఏ ప్రెసిడెంట్ డా. అశోకన్ మరియు సెక్రటరీ డా,అనీల్ కుమార్, జె.నాయక్ ల చేతులమీదుగా అత్యధికరక్తం ప్యాకెట్లు (1274 ఒక్కరోజులో) సేకరించినందుకుగానుఅవార్డు అందుకున్నారు.ఐఎంఏ కావలిచిన్నబ్రాంచ్ అయినప్పటికీ ఉత్తమప్రదర్శన మరియు సేవభావాలు ఉన్నాయని, ప్రత్యేకంగారక్తదాన శిభిరం అత్యుత్తమంఅని వారు కొనియాడారు. ఐఎంఏ కావలి తరపున ప్రెసిడెంట్ డా.కమంచి సుబ్బారావు, సెక్రటరీ డా.వి.గోపి మరియు ట్రెజరర్ డా,పామూరు శివ ప్రసాద్ అవార్డులు అందుకున్నారు.ఈసందర్భంగాఅవార్డుగ్రహీతలుమాట్లాడుతూ తమకు జాతీయఅవార్డురావడానికి ముఖ్యకారణం కావలిఐఎంఏ డాక్టర్లఅందరిసేవభావం మరియు ఐక్యమత్యం అని వివరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ








డక్కిలి, మండలం రిపోర్టర్ - వీసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): ఈరోజు వెంకటగిరి నియోజవర్గంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసం నుండి నాయకులతో కార్యకర్తలతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి పాల కేంద్రం వద్ద ఉన్న సబ్ స్టేషన్ వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ప్లే కార్డ్స్ తో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం సమర్పించి మీడియాతో మాట్లాడారు. ఎలక్షన్ కి ముందు ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పారు అని కానీ ఈరోజు ఇచ్చిన మాట తప్పుతున్నారని 6000 కోట్లు విద్యుత్ చార్జీలు పెంచేశారని జనవరి తర్వాత 9,000 కోట్లు పెంచేందుకు సిద్ధంగా ఉన్నారు అని పెరుగుతున్న విద్యుత్ చార్జీలు ను గురించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూస్తున్నామని అన్నారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి అని శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నాము అని అన్నారు ఒక రెండు వారాలు క్రితం వైయస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అని అన్నారు ప్రజల కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే కూటమి నాయకులు కావాలని ర్యాలీ చేస్తున్న సమయంలో అడ్డుకోవటానికి ప్రయత్నించి గొడవలు కు రెచ్చగొడుతున్నారని దీనికి సాక్ష్యం మీడియా నే అన్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు అవసరాన్ని గుర్తించి ప్రజలకు మంచి చేయాలని శాంతి యుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవడం సరికాదని ఆయన అన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ వైఎస్ఆర్సిపి భారీ నిరసన ర్యాలీ

### ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కొనసాగించాలి

### మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్):పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వడ్డాదిలో నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ గారి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వడ్డాది జంక్షన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ విద్యుత్ శాఖ ఎ డి ఇ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నకు వ్యతిరేకంగా ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అనంతరం ఎ డి ఇ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి విద్యుత్ శాఖ డీఈకి పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని, చార్జీలు పెంచబోమని వెంటనే హామీ ఇవ్వాలని కోరుతూ పాటు నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ధర్మశ్రీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల్లోనే ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కి 15,485 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య వినియోగదారులపై భారము మోపిందని ఆరోపించారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వం ప్రజలపై అప్పులు బారాన్ని మోపి ఆర్థికంగా నడ్డి విరిచిందని అన్నారు. అబద్ధపు వాగ్దానాల చేసి ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం మండలాలకు చెందిన జడ్పిటిసి దొండ రాంబాబు, వైస్ ఎం పి పి దొండ లలిత నారాయణమూర్తి మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రాజాం ఐ.ఓ.సీ.ఎల్ పెట్రోల్ బంక్ పెట్రోల్ లో వాటర్ కలిసిన ఆరోపణ పై బంకు మేనేజర్ వివరణ



బుచ్చయ్యపేట, మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): మండలంలో రాజం గ్రామ పంచాయతీలో కే.బి రోడ్ లో అనుకొని ఉన్న ఐ.ఓ.సీ.ఎల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ లో వాటర్ కలిసిందని రాజాం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరిషా నాని కు అందిన ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం ఆరోపణ చేశారు. ఈ ఆరోపణ మీద బంకు మేనేజ్మెంట్ శుక్రవారం వివరణ ఇచ్చారు. ట్యాంక్ లో ఉన్న పెట్రోల్ ని బయటికి తీసి క్వాలిటీ చెక్ చేసి కొంతమంది ఆరోపణ దారులు ఎదురుగా వివరణ ఇచ్చారు. మా బంక్ లో ఎటువంటి కల్తీ జరగలేదని మా దగ్గర సీసీటీవీ రికార్డ్ ఆధారంతో మేము ఉన్నామని బంకు ఓనర్ మహేశ్వరి రెడ్డి, మేనేజర్ సాయి తెలిపారు. అదేవిధంగా ఆరోపణ దారుల బైకులను తీసుకురమ్మని వాళ్ల పోసిన పెట్రోల్ ని కూడా మెకానిక్ ని తీసుకువచ్చి శుక్రవారం చెక్ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ ఆకుల నాగేశ్వరరావు మరియు గ్రామంలో ఉన్న పలువురు ఆరోపణ దారులు.

## విద్యుత్ ఛార్జీల భారం.. జగన్ రెడ్డి పాపమే..!? ప్రత్తిపాటి రూ.3,082.99 కోట్లను వైసీపీ వసూలు చేసింది



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): వైసీపీ ప్రభుత్వం లో మాజీ సి.యం జగన్మోహన్ రెడ్డి పెంచిన విద్యుత్ ఛార్జీల పైనే ధర్నాలు చేయడానికి ఆ పార్టీ శ్రేణులకు సిగ్గు ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. శుక్రవారం శుభోదయం ప్రతినిధి తో ఆయన చరవాణిలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఎఫ్ పీసీఏ కింద రూ.17 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేయాలని ప్రతిపాదించి.. ఇప్పుడు వాటిపైనే ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునివ్వడం దిక్కుమాలిన చర్య అని పేర్కొన్నారు. 2019లో వైకాపా అధికారం చేపట్టే నాటికి రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే.. తెదేపా ప్రభుత్వం వివిధ సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏ) జగన్ సర్కారు రద్దు చేసిందని తెలిపారు . జగన్ నిర్వాకంతో సుమారు 10 వేల మెగావాట్ల పునరుత్పాదకవిద్యుత్ ప్రాజెక్టులను రాష్ట్రం కోల్పోయిందన్నారు.ఏపీ జెన్కో థర్మల్ ప్లాంట్లుజగన్ హయాంలో నిర్వీర్యమయ్యాయని విద్యుత్ సరఫరా పేరుతో వైసీపీ కీలక నేత అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్ర విద్యుత్ రంగంపై ఆర్థిక భారాన్ని మోపారని ఈ సందర్భంగా ప్రత్తిపాటిగుర్తు చేశారు. జగన్ అవినీతి, కక్షసాధింపు చర్యల కారణంగానే ప్రస్తుతం ఇంధన సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై భారం పడుతుందని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.రూ.18,568 కోట్ల భారం మీ పాపం కాదా అని ప్రశ్నించారు? : 2022-23, 2023-24 ఆర్థికసంవత్సరాలకు సంబంధించి ఎఫ్ పీసీఏ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతించాలని ఏపీఈఆర్సీని జగన్ కోరారన్నారు. 2021-22సంవత్సరాలకు ఎఫ్ పీసీఏ రూ.3,082.99 కోట్లను గత ప్రభు త్వమే వసూలు చేసిందన్నారు.ఆ తర్వాత రెండేళ్ల ప్రతిపాదన లను డిస్కంలు ఏపీఈఆర్సీకి సమర్పించినా.. ఎన్నికల దృష్ట్యా నిలిపేసింది. 2022-23 సంవత్సరాలకు రూ.6,073 కోట్లు,2023- 24 సంవత్సరాలకు రూ.9,412 కోట్లు జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన ప్రతిపాదనలలేనని ఇవ్వని తెలిసి మోహన్ రెడ్డి వైసిపినాయకులు చేత ధర్నాలు, దీక్షలు, రాస్తారోకులు చేయడం ఏమిటని పలు ప్రశ్నలు సంధించారు.కూటమి ప్రభుత్వంలో విద్యుత్ భారాలు ప్రజలపై మోపమని ప్రత్తిపాటి హితవు పలికారు.

## ఈతోడు గ్రామంలో పడకేసిన పారుశుద్యం




తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో గత నెల నుండి పైపులు లీకేజీ తో నీరు పురవీదులు గుండా వృధాగా పంచాయతీ సంబంధించిన నీరు ఒక నదిలా పారుతున్న కూడా పంచాయితీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు బహిరంగంగా చర్చించుకున్నట్లు సమాచారం,ముఖ్యంగా బ్రతుకు జీవుడా అని కూలి నాలి చేసుకుంటూ ఉన్న కుటుంబంలో చిన్న పిల్లలు ఎక్కువగా ఉండడంతో మలేరియా, టైఫాడ్ మొదలగు వ్యాధులతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని ఇవన్నీ స్థానిక పంచాయితీ కార్యాలయం కూతవేటు దూరంలో పైపులు లేకేజి అవుతున్న అదే దారిలో కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనాలు సైతం పోతున్నప్పటికి కూడా పరిస్థితి అంతా తెలిసినప్పటికి కూడా పంచాయితీ కార్యదర్శికి చలనం లేకపోవడం విడ్డురంగా ఉందని కాలిని వాసులు చర్చించుకుంటున్నట్లు



సమాచారం. ముక్యంగా ఈ లికేజి వ్యవహారం స్థానిక సర్పంచ్ కు, మరియు కార్యదర్శికి పలువురు కాలినివాసులు ఈ విషయం చెప్పినప్పటికి కూడా చేస్తాం చూస్తాం అని కళ్లిబొల్లు మాటలు చెప్పి తపించుకుంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ఈతోడులోని పంచాయితీ పైపులైన్ లికేజి సమస్య పరిష్కారం చేయవలసిందిగా అటు పక్కన నివసిస్తున్న ప్రజలు వేడుకొంటున్నట్లు సమాచారం,త్వరగా ఈ పరిష్కారం కాకపోతే సోమవారం గ్రీవెన్స్ రోజు స్థానిక పంచాయితీ కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులు అక్కడ అక్కడ చర్చించికుంటున్నట్లు సమాచారం.

## వరి పంటల్లో తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి : సహాయ వ్యవసాయ సంచాలకులు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):సింగరాయకొండ మండలంలోని ఊళ్ళపాలెం మరియు బింగినపల్లి గ్రామాలలో సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. నిర్మలకుమారి మరియు మండల వ్యవసాయ అధికారి వరి పొలాల్లో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్శనలో వరి పంటల్లో తెగుళ్ల పరిస్థితులు మరియు పరిష్కారాలను పరిశీలించారు.వరిలో ముఖ్యంగా ఆకు ముడత తెగులు మరియు దోమల ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. దీనికి నివారణ చర్యలుగా రైతులకు క్లోరిపైరిఫాస్ 20 ఇసి 2.5 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా సూచించారు.అదే విధంగా, వరిలో కాండం తొలుచు పురుగు గమనించారు. దీని నివారణకు ఫేమ్ 30 మి.లీ ఒక్క ఎకరానికి పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ చర్యలు తీసుకోవడం ద్వారా పంటను రక్షించుకోవచ్చని వివరించారు.రబీ 2024 సీజన్లో ప్రధాన పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. పంటల వివరాలు నమోదు చేయడం ద్వారా రైతులు ప్రభుత్వ యోజనల నుండి లబ్ధి పొందవచ్చని వివరించారు.ఈ సందర్శనలో రైతులకు పంట రక్షణ, సస్య నివారణ చర్యలపై స్పష్టమైన సూచనలు అందించడంతో పాటు, పంటలను సురక్షితంగా సాగుచేయడానికి మద్దతు ఇచ్చారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి వనమా



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను వరికుంటపాడు మండల వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ



మండలంలో సుమారుగా 550 ఎకరాల్లో కోత దశలో ఉన్న మినుము పంట గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పైరు పైనే మొలకెత్తే అవకాశం ఉన్నదని, మరొక వర్షం పడితే పైరు పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. మండలంలోని ఇస్కపల్లి, గొల్లపల్లి, యర్రంరెడ్డిపల్లి, పెద్దిరెడ్డిపల్లి తూర్పు రొంపిదొడ్ల గ్రామాలలో కోత దశలో ఉన్న మినుము పంటను శుక్రవారం నాడు వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర పరిశీలన చేసి పంట నష్ట నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతున్నదని తెలిపారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు పోరాటాలు చేస్తాం : కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి






కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందని కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయంలో డి ఈ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దాదాపుగా 15 వేల కోట్లు పైచిలుకు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచే ప్రసక్తి లేదంటూ చంద్రబాబు అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ఛార్జీలు తగ్గించే అంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఇచ్చిన మాటను తప్పిన కూటమి ప్రభుత్వం! అందుకే ఈ పోరుబాట!!

### మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ధ్వజం





టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం తప్పిందని అందుకే ఈ పోరుబాట పట్టేమని వైఎస్ఆర్సిపి కొండపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం భారీ ర్యాలీ వైసిపి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కరెంట్ బిల్లులు షాట్ కొట్టే విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఏ విధంగా పెంచిందో మనం చూస్తున్నామని ఇప్పటికే 35 శాతం వరకు విద్యుత్ చార్జీలు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. కేవలం ఒక్క నవంబర్ నెలలోనే 6,000 కోట్ల పైచీలకు అదనపు భారాన్ని ప్రజలపై మోపేరన్నారు. ప్రజల జేబుకు చిల్లులు పెట్టి అందరిపై బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ఈ కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఎద్దేవ చేశారు. అంతేగాక రాబోవు జనవరి మాసం నుండి మరో 9,000 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై వేసే విధంగా ఈ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని వెరసి15,000 కోట్ల అదరపు ఆర్థిక భారాన్ని ప్రజలపై రుద్దుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దారుణమైన విషయమని దీన్ని వైసిపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఏ విధంగా అయితే తమ ప్రభుత్వంలో 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నామొ యధావిధిగా ముందుకు తీసుకువెళ్తామని కూటమి ప్రభుత్వం ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రభుత్వం అతిక్రమించిందన్నారు. ఈ వర్షాకాలంలో అప్రకటిత విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని ప్రతి వినియోదారునికి 30 శాతం పైన అదనపు విద్యుత్ చార్జీలు వేస్తున్న పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు పూర్తిస్థాయిలో ఉచితంగా విద్యుత్ ను అందించేంతవరకు విద్యుత్ ఛార్జిలు ధరలు పూర్తిస్థాయిలో తగ్గించేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు. తదనంతరం సమయం అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.



## ప్రతి ఆహార సంబంధమైన వ్యాపారస్తుడు పోస్టాక్ శిక్షణా మరియు సర్టిఫికేషన్ పొంది ఉండాలి

### పాలకొలను యశోద దేవి (పోస్టాక్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ )



తిరుపతి, (శుభోదయం న్యూస్):తిరుపతి డి ఆర్ డి ఏ మీటింగ్ హాలు నందు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ మద్దిలేటి విచ్చేసి ఈ పోస్టాక్ కార్యక్రమం ఉద్దేశిస్తూ ప్రతి వ్యాపారస్తుడు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని క్లీన్ ఫుడ్ తయారు చేయాలని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, కల్తీ ని గుర్తించాలని, ఫుడ్ కలర్స్, అజినోమోటో టేస్టీ సాల్టును వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె వి జి వి ఎం సౌత్ ఇండియా ఇంచార్జ్ టి సింధు, శ్రీ మోహన్ బాబు మరియు జిల్లా టీం హెడ్ టి.పార్వతి, టి లలిత, కన్నయ్య, పి అక్షయ, పి హరి, జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ పి అమర్నాథ్ మరియు హొటల్, ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్ బేకరీ సమోసా జిలేబి స్వీట్స్ టీ స్టాల్స్ చిప్స్ చికెన్ పకోడా బజ్జీ సెంటర్స్, జూ సెంటర్స్ బిర్యానీ పాయింట్స్, జూస్ సెంటర్స్, మెస్సులు నిర్వహించు యజమానులు, ప్రతినిధులు జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయ సిబ్బంది శ్రీ సుమన్, లు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేసిన టిడిపి నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, డాక్టర్ కవితల కూతురు ముక్కు ఊహ శ్రీ పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో స్థానిక టిడిపి నాయకులు మాల దారులకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, దండి బోయిన మల్లికార్జున యాదవ్, బండ్ల నారాయణ, ఎన్ సాంబయ్య, కొండిశెట్టి రమణయ్య, గుత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):ఆర్థిక సంస్కరణల పితామహుడు,భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి హస్తం శ్రేణులు శుక్రవారం పాపన్నపేటలో ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు.ఆర్ బిఐ గవర్నర్,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా,పీవీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి,2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఇందులో భాగంగా నాయకులు గోవింద్ నాయక్,శ్రీనివాస్,నిటలాక్షప్ప,ఖలీమ్,గౌస్,నరేందర్ గౌడ్,విట్టల్,రమేష్ గౌడ్,లక్ష్మణ్,నాగరాజు,బాబర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్తివాడ వాసికి వ్యాయామ విద్యలో డాక్టరేట్




మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :మెదక్ జిల్లా పాపన్న పేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన యాదగిరి పైతర ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇటీవల డాక్టరేట్ పట్టాను యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్. పి.వెంకట్ రెడ్డి చేతులమీదుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో అందుకున్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో వ్యాయామ విద్యా విభాగంలో పరిశోధన చేసినందుకు గాను యూనివర్సిటీ అధికారులు ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు.'ఏ స్టడీ ఆఫ్ హెల్త్ రిలేటెడ్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ గురుకుల స్కూల్స్ స్టూడెంట్స్ ఇన్ మెదక్ జిల్లా తెలంగాణ'అనే అంశం మీద 6 సంవత్సరాలు డాక్టర్.యాదగిరి పైతర పరిశోధన చేశారు.మలి దశ ఉద్యమంలో నిజాం కాలేజీ నుండి ఓయు జేఏసీ నేతగా పోరాడి తెలంగాణ రాష్ట్రం సిద్ధించేలా తన వంతు పాత్ర పోషించారు.యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ పి.వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో వ్యాయామ విద్యా విభాగంలో డాక్టరేట్ సాధించేందుకు సహకరించిన యూనివర్శిటీ ప్రోఫెసర్లకు,అధికారులకు,యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ లకు,స్నేహితులకు,కుటుంబ సభ్యులకు,కుర్తివాడ గ్రామ ప్రజలందరికీ ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛను దారులకు కుర్చీలు ఏర్పాటుచేసిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





జిన్నారం: (శుభోదయం న్యూస్)బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో ప్రతి నెలా వచ్చే పింఛన్ కోసం వృద్ధులు వికలాంగులు లైన్లో నేను ముందుంటా అంటే నేను ముందుంటా అని ప్రతి నెలా తోసుకోవడం క్రింద పడిపోవడం దెబ్బలు తగిలించుకోవడం జరుగుతుంది. ఆ విషయం గమనించిన బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి చూసి చలించి పోయి వాళ్ల కోసం కూర్చునేందుకు 100 ఆయాకుర్చీలను ఏర్పాటు చేశారు. తన సొంత డబ్బులతో 30 వేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి కుర్చీలను సమకూర్చారు. అనంతరం ఫించన్ కోసం వచ్చిన వారిని లైన్లో నిలుచుండబెట్టి వారికి టీ సదుపాయం కల్పించారు. ఇక ప్రతి నెల మీరు లైన్లో నుంచోవద్దు అని కూర్చొని పింఛన్లు తీసుకోమని చెప్పి అమ్మలకు అక్కలకు, వృద్ధులకు వికలాంగులకు చెప్పడం జరిగింది. మీకు ఏ కష్టమైనా మీ కొడుకు ఆనంద రెడ్డి ఉన్నాడని వారికి భరోసా ఇవ్వడం జరిగింది .పింఛన్ తీసుకుని వృద్ధులు వికలాంగులు ఆనంద్ కృష్ణారెడ్డిని చల్లగా ఉండాలి బిడ్డా ఇంతవరకు ఎవరు ఇలాంటి సాయం చేయలేదు నువ్వు చల్లగా ఉండాలి బిడ్డా అని దీవించడం జరిగింది. కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మ జాగ్రత్తగా కూర్చోండి ఈ వయసులో పడితే మీకు సేవలు చేయడానికి ఎవరు ఉండరు మీరంతా నా తల్లిదండ్రులలాగ కనిపిస్తున్నారు మా తల్లిదండ్రుల కష్టమొస్తే నేను చూడనా అలాగే మీరు నా తల్లిదండ్రులుగా భావించిన చేస్తున్నాను మీరు ఎప్పుడు బాగుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి పరామర్శ

### కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం నీలం మధు ముదిరాజ్

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించిన నీలం మధు మరియు కాంగ్రెస్ శ్రేణులు..



జిన్నారం(శుభోదయం న్యూస్ ):పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ గారు ఇటీవల ప్రమాదవశ్యతు గాయపడగా చికిత్స చేసుకుని కొడకంచి లోని వారి నివాసానికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి పరామర్శించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు, చికిత్స చేసుకుని వచ్చిన వడ్డే కృష్ణ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నీలం మధు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి మరియు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఎంతో ఉపయోగ పడ్డాయని గుర్తుచేసుకున్నారు, ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించి నాయకులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్,సీతారాం, నరసింహ, రామకృష్ణ, మాణిక్ రావు,శ్రీనివాస్,మహేష్,శ్రీనివాస్,గణేష్, రాము, బిక్షపతి,వెంకటేశ్,నర్సింలు, ఎల్లయ్య,సురేష్,శ్రీకాంత్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారతరత్న అవార్డు గ్రహీత ఆర్థికవేత్త మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా భారత మాజీ ప్రధానిగా 10 సంవత్సరాలు పాలించిన మహా నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకముగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో ఆర్థిక వ్యవస్థని గట్టు ఎక్కించిన మహా నాయకుడు ఆర్థికవేత్త అని ఆయన అన్నారు. భారత కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీరని లోటు అని భారత ప్రధానిగా ఆయన చేసిన సంస్కరణ కొనియాడుతూ ఆయనకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బుగ్గ ఉదయ్, రాపోలు శ్రీనివాస్, ఎడవెల్లి అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళి ఆరూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ మరణంపట్ల విచారం వ్యక్తపరిచి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి మచ్చగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్ డైరెక్టర్ ఆవుల స్వామి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాట్లాడుతూ దేశం గొప్ప మేధావిని రాజ్యనీతియుని కోల్పోయిందని ఇది దేశానికి చాలా బాధాకరం 10 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా ఇలాంటి మచ్చ లేకుండా పరిపాలించిన మహా నేత అని అన్నారు,ఇంకా పనికి ఆహార పథకం సమాచార హక్కు చట్టం మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనే చట్టాలు చేయబడ్డాయి అని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య వేముల కొండ మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తిసుంకి ఆనంద్ ఆవుల అంజయ్య ఎర్ర ఎంకయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల సుధాకర్ బత్తిని వెంకటేశం వెలిమినేటి సంతోష్ మీసాల మత్స్యగిరి పోలేపాక నరసింహ కొయ్యగురి మధు నల్ల రామచంద్రం బోగారం ఎల్లయ్య సుంక్షాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి నివాళులు అర్పించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారని గౌరవ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ గారు అన్నారు. మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే గారు మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ గారు అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ గారిని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ గారు చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారథ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు.ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ గారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మన్మోహన్ సింగ్ గారి చిత్తశుద్ధి ప్రజాసేవ పట్ల అంగిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకంగానిలుస్తుందన్నారు ఈ శ్రద్ధ దారుణంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మీయులకు తన సానుభూతి తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ లో వివిధ విభజన అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ గారికి కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళి



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) భారతదేశం మాజీ ప్రధాని డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ గారు అకాల మరణానికి చింతిస్తూ ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటని ఆర్థిక వేత్తగా ఆర్బీఐ గవర్నర్ గా దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేకసేవలందించారు దేశ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భం లో తన ఆలోచన%ఎ% విధానంతో అనేక సంస్కరణలు చేపట్టి ఆర్థిక సంక్షోభాన్ని కాపాడి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు కాంగ్రెస్ పార్టీలో అనేక సేవలు అందించి రెండుసార్లు భారత ప్రధానిగా దేశ ప్రజలకు చిర స్మరణీయుడు వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలను సూచించాడు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, పాతపల్లి ఎల్లయ్య, దాతు శ్రీనివాస్, దీటిబాలరాజు, పెద్దల్లి ప్రకాష్, మారెల్లి రాజిరెడ్డి,నాయిని ఓదెల యాదవ్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, సింహాచలం, దాసరి సాంబమూర్తి, ఆసిఫ్ పాషా, యుగంధర్, గడ్డం శ్రీనివాస్, యాకూబ్, మాలేం మధు,హనుమ సత్యనారాయణ, అల్లి శంకర్, ఇండ్ల ఓదెలు, మోహిద్ సన్నీ, కలవల రంజిత్, కృష్ణ, గుమ్మడి రవి, గఫూర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్(శుభోదయం న్యూస్ ):పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గౌరవ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారిని మంచిర్యాల నివాసియైన గోగుల రవీందర్ రెడ్డి, 9502252229 అనునతడు వాట్సాప్, ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనను కించపరిచేలా అనుచిత వాఖ్యలు చేసినాడు.తరతరాలుగా ప్రజా సేవకు అంకితమైన దళిత నేత దివంగత శ్రీగడ్డం వెంకటస్వామి గారి రాజకీయ వారసుడు, మనవడైన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ గారిని అకారణంగా సోషల్ మీడియా వేదికగా ఆయన పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది.కావున తమరు మా విన్నపాన్ని మన్నించి, దళిత నేత పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ గారిని కించపరిచేలా సామాజిక మాధ్యమాల ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంచిర్యాల నివాసి గోగుల రవీందర్ రెడ్డిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోగలరని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గారు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తమరిని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొదిల మల్లికార్జున్, బోయిని మల్లేష్, నర్సింగ్, కామవిజయ్,తిప్పరపు మధు,రఫీక్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ ,టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం**

**జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్**



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్ ): గోదావరిఖని లోని శ్రీపాదరావు విగ్రహం వద్ద టి పి టి ఎఫ్ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఘన నివాళులుఅర్పించారు. వక్తలుమాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం అని టిపిటిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య అన్నారు ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన మన్మోహన్ సింగ్ జీ.ఆయన మరణం దేశానికి తీరని లోటు అనిరెండు పర్యాయాలు దేశప్రధానిగా,అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి అందించిన సేవలు అమూల్యం. మన్మోహన్ సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో మన్మోహన్ సింగ్ సంస్కరణలు కీలకం అని ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ ది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్, టి పి టి ఎఫ్ నాయకులు కేశవరెడ్డి ,రాజిరెడ్డి,రవికుమార్, గట్టయ్య, చంద్ర శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అన్యవర్గ ధోరణి అవలంబిస్తున్న మద్దెల దినేష్ కు సిపిఐ పార్టీ ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్ సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్**

రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) కొంతమంది వ్యక్తులు పార్టీ ప్రజాసంఘాల పేరుతో ఇచ్చే పత్రికా ప్రకటనలకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గొసిక మోహన్, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ నగర కార్యదర్శి కామ్రేడ్ కే. కనక రాజ్, సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య తో పాటు నగర కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం తమ వ్యక్తిగత పేరుకోసం పా కులాడడమే తప్ప పార్టీ కి వారివల్ల ఒరిగింది ఏమీలేదని వారన్నారు.కనీసం పార్టీ సభ్యత్వం కూడా వారికి లేదని అన్నారు. పార్టీలో ఉన్న వివిధ హోదాలను తగ్గించినప్పటికిని కొంతమంది నాయకుల చేస్తున్న ప్రోత్సాహం వల్ల పార్టీలో విచ్ఛిన్న కారులు తయారవుతున్నారని వారు తెలిపారు.వారిచ్చే ప్రకటనలు పార్టీకి సంబంధం లేదని వారన్నారు.వ్యక్తిగత పోకడలతో పోవడంతోపాటు సిపిఐ ప్రజాసంఘాల పేరును వాడుకొని వ్యక్తిగతంగా ఎదిగే ప్రయత్నం చేస్తున్న కారణంగా ఈ రోజు నుండి మద్దెల దినేష్ కి సిపిఐ పార్టీ మరియు ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈరోజు నుండి రామగుండం నగర సమితిలో పార్టీ పేరిట ఎటువంటి కార్యక్రమాలు చేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్ దంపతులకు ఇటీవల కుమారుడు జన్మించగా, అదేవిధంగా అడ్డగుంటపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదరవేణి శ్రీనివాస్ దంపతులకు కూడా కుమారుడు ఇటీవలనే జన్మించగా విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ఈరోజు ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్ళి నూతనంగా జన్మించిన బాబులను ఎత్తుకొని ఆశీర్వదించి, ఆ దంపతులకు శుభాకాంక్షలు




తెలియజేశారు.ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సిమ్స్ ప్రిన్సిపాల్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందితో పాటు తదితరులున్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించగా శుక్రవారం వలిగొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య,ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుదేలైన భారత ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మంత్రిగా గాడిలో పెట్టి ఎన్నో సంస్కరణలు చేసిన ఆర్థికవేత్త, భారత ప్రధానిగా రెండు పర్యాయాలు పదవి బాధ్యతలు చేపట్టి దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించిన గొప్ప మహా రాజనీతిజ్ఞుడు ఆయన అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ గౌడ్ , బత్తిని సహదేవ్ గౌడ్,గుండు దానయ్య గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, కొండూరు భాస్కర్ గౌడ్, ఐటి పాముల రవీంద్ర, ఎండి కుర్షిద్,ఉలిపే మల్లేశం,బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తిని వరుణ్ గౌడ్, బుగ్గ ఉదయ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ బాబా,రాపోలు శ్రీనివాస్, కొండూరు సాయి, గుండాల సాయి,చిన్నపాక నరేందర్,ఎడవెల్లి అనిల్, ఎమ్మే నవీన్, ఆదిమూలం సోమేశ్, బత్తిని అరుణ్ గౌడ్, బత్తిని చిన్న వెంకటేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చిట్టేడ్డి అభితేజ్ రెడ్డి ఆధ్వర్యంలో



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులు చిట్టెడి అభితేజ్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన చిట్టెడి అభితేజ్ రెడ్డికి గురు స్వామి ఎల్లంకి మురళి గురుస్వామి, కుంభం ఉపేందర్ రెడ్డి గురుస్వామి, దొంతరబోయిన ఆనంద్ గురు స్వామి వారికి వారి కుటుంబం సభ్యులకు అయ్యప్ప స్వామి కరుణా కటాక్షం ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వామి దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గురుస్వామి, గురు స్వాములు, ఎల్లంకి సతీష్ స్వామి, దంతూరి యాదగిరి స్వామి అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):27.12.2024న 1600 గంటల సమయంలో తప్పిపోయిన మహిళ పేరు ఎం. మాధవి వయస్సు: 35 సం.లు ఓసి: కూలీ, డిపిఎస్ స్కూల్ సమీపంలో, తుకారాంగేట్‌లో తన చిన్న కుమార్తెతో కలిసి ఉంటూ కల్లు దుకాణంలో పనిచేస్తోంది. 20.12.2024న సుమారు 0700 గంటల సమయంలో తప్పిపోయిన మహిళ తాను జోగిపేట వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. కానీ ఆమె రాలేదు. వెంటనే మాధవి కోసం అన్ని చోట్ల వెతికినా ఫలించలేదు. అందుకే తప్పిపోయిన మహిళను గుర్తించి చట్ట ప్రకారం అప్పగించాలని కోరారు.

## మోపాడు రిజర్వాయర్ ను పరిశీలించిన మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని మోపాడు రిజర్వాయర్ కు గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ మరియు సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు రిజర్వాయర్ ను పరిశీలించ డం జరిగింది. ఈ సందర్భంగా సుమారు మూడు అడుగుల మేర రిజర్వాయర్ లోకి నీరు చేరినట్లు ఆయన తెలిపారు. రిజర్వాయర్ ప్రస్తుత నీటిమట్టం తదితర వివరాలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి, సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య లకు తెలిపినట్లు ఆయన అన్నారు.

# ఘనంగా జరిగిన జనసేన నాయకుడు ఏడుకొండలు జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దర్శి ఏడుకొండలు జన్మదిన వేడుకలు స్థానిక జనసేన కార్యాలయం నందు జనసేన నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి జనసేన కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సునీల్ పలువురు జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర క్యాబినెట్ సంతాపం



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర క్యాబినెట్ సంతాపం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ సంతాప తీర్మానం చేసింది. క్యాబినెట్ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కేంద్ర క్యాబినెట్ సంతాపం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ సంతాప తీర్మానం చేసింది. క్యాబినెట్ సమావేశంలో మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. వచ్చే నెల 1వ తేదీ వరకు ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ మేరకు కేంద్రం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.ఈ ఏడు రోజులపాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోని ఇండియన్ మిషన్స్, రాయబార కార్యాలయాల్లో జాతీయజెండాను సగం వరకు ఎగురవేయనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నిర్ణయించారు. అంత్యక్రియల రోజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు హాఫ్ డే సెలవు ప్రకటించారు.మన్మోహన్ సింగ్ మృతిపట్ల క్యాబినెట్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పశ్చిమ పంజాబ్‌లోని గాహ్‌లో జన్మించారు. 1954లో పంజాబ్ యూనివర్సిటీ నుంచి అర్థశాస్త్రంలో మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. 1962లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆయన డాక్టరేట్ ఇచ్చింది.చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్‌గా మన్మోహన్ సింగ్ తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత అదే యూనివర్సిటీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్ అయ్యారు. అనంతరం ఢిల్లీ యూనివర్సిటీలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఇంటర్నేషనల్ ట్రేడ్ ప్రొఫెసర్‌గా చేరారు. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖలో వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. ప్లానింగ్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు.

# జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్.. ఇండియా 164/5



రెండో రోజు చివరి క్షణాల్లో ఇండియా తడబడింది. అకస్మాత్తుగా మూడు వికెట్లను కోల్పోయింది. దీంతో ఆట ముగిసే సమయానికి.. ఇండియా 46 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. హాఫ్ సెంచరీ హీరో జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు చేరుకున్నారు. రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు.మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి..



ఎమ్మెల్సీ కవిత డిమాండ్ బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్హైదరాబాద్: బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

# అంతర్జాతీయ అవార్డు అందుకున్న నటి రోజా కూతురు..



ప్రముఖ టాలీవుడ్ నటి రోజా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటిగా తెలుగు ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా రాణించిన రోజా అనంతరం రాజకీయల్లో ఎంట్రీ ఇచ్చింది. ప్రముఖ టాలీవుడ్ నటి రోజా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటిగా తెలుగు ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా రాణించిన రోజా అనంతరం రాజకీయల్లో ఎంట్రీ ఇచ్చింది. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్‌సీపీలో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు మంత్రిగా పని చేశారు. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి చెందడంతో ప్రస్తుతం ప్రజలతో మమేకం అవుతూ.. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఇదిలా ఉంటే రోజా బాటలోనే ఆమె కూతురు అన్షు మాలిక కూడా పయనిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా అన్షుమాలిక ఇంటర్‌నేషనల్ అవార్డును గెలుచుకుంది.నైజీరియాలోని లాగోస్లో జరిగిన గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఫెస్టివల్లో సోషల్ ఇంపాక్ట్ విభాగంలో గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్షిప్ అవార్డు అందుకుంది అన్షుమాలిక. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఆమెనే షేర్ చేసింది. అవార్డుతో కలిసి దిగిన ఫొటోలు, వీడియోలను అందులో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.

## ఆయన నాయకత్వం దేశ గమనాన్నే మార్చేసింది



**అమరావతి,:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపారు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా " గొప్ప రాజనీతిజ్ఞుడు, దురదృష్టి గల ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతికి భారతదేశం మొత్తం సంతాపం తెలుపుతోంది. ఆయన నాయకత్వం దేశ గమనాన్నే మార్చేసింది. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా" అని ట్వీట్ చేశారు పవన్ కళ్యాణ్. ఇక మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. వయసు రిత్యా తలెత్తిన అనారోగ్య సమస్యల కారణంగా ఆయన తుది శ్వాస విడిచారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంచనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. ఇక ఆయన భౌతికకాయానికి నేడు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ రోడ్డులోని ఆయన నివాసంలో ప్రజలు సంతాపాన్ని తెలియజేస్తున్నారు. డిసెంబర్ 28వ తేదీ ఉదయం 8 గంటలకు ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తరలించి, ఉదయం 8:30 గంటలకు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఇక రేపు ఉదయం 9:30 గంటలకు మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభం కానుంది.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నివాళి



**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, టిడిపి ఎంపీలు కేశినేని చిన్ని, బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఓ గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని అన్నారు. ఆయన మరణం బాధాకరమని.. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వహించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు చంద్రబాబు. అంతేకాదు ఉపాధి హామీ, ఆధార్, విద్యా హక్కుకు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు. ఇక మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. వైయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంచనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. శనివారం రోజున ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్ వెల్లడించారు.ఽ

## బాబు ష్యూరిటీ - బాదుడు గ్యారెంటీ: మాజీమంత్రి రోజా



**అమరావతి,:** ఏపీలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలంటూ వైసిపి శుక్రవారం రోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఉచిత విద్యుత్ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుందని వైసిపి ఆరోపించింది. వైసిపి పార్టీ పిలుపుమేరకు ఆ పార్టీకి చెందిన కీలక నేతలు నేడు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో నగరి నియోజకవర్గం పుత్తూరులో మాజీ మంత్రి రోజా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలపై భారం మోపుతూ అంత ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్ లో తిరిగే హక్కు మీకు ఎవరిచ్చారని విమర్శించారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు రోజా. గత ఏడు నెలల్లోనే చంద్రబాబు లక్ష కోట్ల అప్పు చేశారని ఆరోపించారు. కేవలం 6 నెలల్లోనే 15, 500 కోట్ల విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచుతుంటే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు..? అని ప్రశ్నించారు. చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదు.. ఆయన మాటలకి గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కరెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇసుక రేట్లు ఇలా అన్నీ పెంచేశారని దుయ్యబట్టారు.ఽ

## చంద్రబాబు ప్రజలను మోసం చేశారు



**అమరావతి,:** ఏపీలో కరెంట్ చార్జీల పెంపునకు నిరసనగా వైసీపీ నేతలు ఆందోళన బాటపట్టారు. వెంటనే కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆ పార్టీకి చెందిన కీలక నేతలు రోడ్డెక్కి ఆందోలన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పిలుపుమేరకు ఆ పార్టీ శ్రేణులు నిరసనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలోనే పెంచిన కరెంట్ చార్జీలను తక్షణమే తగ్గించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేయగా.. చంద్రబాబు మాయమాటలతో ప్రజలను మోసం చేశారని ఎంపీ మిథున్ రెడ్డి దుయ్యబట్టారు. బాబు ష్యూరిటీ బాదుడు గ్యారెంటీ అని మాజీ మంత్రి రోజా ఎద్దేవా చేశారు. గ్యారెంటీలు అంటూ చంద్రబాబు అబద్దాలు చెప్పేవారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.

## టెట్ హాల్ టికెట్లు విడుదల




**హైదరాబాద్, :** టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు హాల్ టికెట్లు విడుదలయ్యాయి. దానికి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. టెట్ పరీక్ష రాసేందుకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జర్నల్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కన్నారు. 2025 జనవరి 2 నుంచి 20 వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలను నిర్వహిస్తారని తెలుస్తోంది. సాంకేతిక సమస్య వలన జనవరి 11వ తేదీన ఉదయం సెషన్, 20న ఉదయం, మధ్యాహ్నం సెషన్లకు హాజరయ్యే అభ్యర్థుల హాట్ టెకెట్లు రేపు (శనివారం) అందుబాటులోకి వస్తాయని విద్యాశాఖ వెల్లడించింది.

# ఇక రూపాయి పోటు..



### అధిక ధరలకు ఆజ్యం
### కరెన్సీ రికార్డ్ పతనంతో ప్రజలపై భారాలు
### ఎలక్ట్రానిక్, వాహన ఉత్పత్తులు మరింత ప్రియం
### విదేశీ విద్యా, ప్రయాణం కష్టమే
### చమురు మంటే..
### ఐదేండ్లలో రూపీ 20 శాతం పతనం

విశ్వగురుగా చెప్పుకొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ హయంలో ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ రికార్డ్ పతనాన్ని చవి చూస్తోంది. చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరిపై ప్రత్యక్షంగా.. పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. వరుస పతనంతో రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శనను కనబర్చుతోంది. గడిచిన ఐదేండ్లలో ఈ కరెన్సీ 20 శాతం పైగా పడిపోయింది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత ఆర్థిక విధానాలతో దేశంలో ఇప్పటికే అధిక ధరలు బెంబేలెత్తిస్తున్న తరుణంలో కరెన్సీ క్షీణత ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోయనుందని హెచ్చరిస్తున్నారు. హెచ్చు ధరలతో ప్రజల ఆదాయం పడిపోనుంది. వస్తువులకు డిమాండ్ తగ్గనుంది.. అంతిమంగా ఇది తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారి తీయనుంది.

బిజినెస్ డెస్క్- డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని దీంతో డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువను మరింత బలహీనపరుస్తుందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో మళ్లీ సుంకాల యుద్ధం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగానే వినపడుతున్నాయి. ఫలితంగా ముందు జాగ్రత్తగా డాలర్ల కొనుగోళ్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు రూపాయి పరిస్థితుల్ని మరింత దిగజార్చుతున్నాయి. ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి. దేశీయ కరెన్సీ వరుస పతనం వల్ల ముఖ్యంగా దిగుమతి ఉత్పత్తులు భారంగా మారనున్నాయి. విదేశీ విద్యా, అంతర్జాతీయ ప్రయాణాలు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, చమురు, బంగారం, వంటనూనెలు, పప్పు దినుసులు తదితరాల ధరలు మరింత పెరుగుతాయి. విదేశాల్లో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్యా, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది. అదానీ కోసం కేంద్రం భారీగా బొగ్గు దిగుమతులకు అనుమతిస్తోన్న విషయం తెలిసిందే. ఈ రంగానికి అధికంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఆ బొగ్గుతో ఉత్పత్తి చేసిన విద్యుత్ భారం కానుంది. దేశం మొత్తం చమురు వినియోగంలో 85 శాతం దిగుమతుల నుంచి సమకూర్చుకుంటున్నదే.. చమురు దిగుమతులపై భారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరగనున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ పరిణామాలు భారత్‌లో అధిక ధరలకు ఆజ్యం పోయనున్నాయి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం మరింత ఎగిసిపడనుంది.

### వడ్డీ రేట్లు పెరగొచ్చు..

హెచ్చు ద్రవ్యోల్బణ కట్టడికి ఆర్బిఐ వడ్డీ రేట్లను పెంచాల్సి రావొచ్చు. ఇప్పటికే హెచ్చు వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణాలు ప్రియమయ్యాయి. రూపాయి దెబ్బతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే ఆర్‌బిఐ ఎంపీసీ సమీక్షల్లో వడ్డీ రేట్లు పెంచడానికి మెండుగా అవకాశాలున్నాయి. అదే జరిగితే అన్ని రకాల రుణాలు మరింత భారం కానున్నాయి. ప్రస్తుత వాయిదా చెల్లింపుల (ఇఎంఐ) విలువ పెరగనుంది. దీంతో గృహ, వాహన అమ్మకాలపై ఒత్తిడి పెరగనుంది. అధిక ధరలు, హెచ్చు వడ్డీ రేట్లు ప్రజల కొనుగోలు శక్తిని హరించనున్నాయి. దీంతో వస్తు డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం పడనుంది.

### ఐదేండ్లలో 100కు పడొచ్చు..

ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేండ్లలో 20 శాతం క్షీణించగా.. వచ్చే ఐదేండ్లలోనూ ఇదే స్థాయిలో పతనం కావొచ్చని పలు రిపోర్టులు చెబుతోన్నాయి. 2030 నాటికి అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 100కు పడిపోవచ్చని దిక్వింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2019లో డాలర్‌తో రూపాయి విలువ 70గా ఉంది. గడిచిన ఐదేండ్లలో మోడీ 2.0 హయంలో 20 శాతం పతనమై 85కు దిగజారింది. మోడీ 3.0 నేతృత్వంలోని 2029 డిసెంబర్ నాటికి 100కు దిగువకు పతనం కావొచ్చని అంచనా. 2025 డిసెంబర్ నాటికి 87-88 మధ్య ఉండొచ్చని.. 2027 నాటికి రూ.95కు క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2029 నాటికి మూడో సారి మోడీ ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కానుంది.

### విదేశీ అప్పు చెల్లింపులు భారమే..

భారత్‌లోకి వచ్చి.. పోయే విదేశీ కరెన్సీ ఆదారంగా లెక్కించే కరెంట్ ఖాతా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ లోటును ఎదుర్కోవచ్చని స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ అంచనా వేసింది. డాలర్ విలువ పెరగడం.. రూపాయి అమాంతం బక్కచిక్కడంతో ప్రపంచ దేశాల నుంచి భారత్ తీసుకున్న అప్పులపై అధిక వడ్డీలు చెల్లించాల్సి ఉంటుంది. దిగుమతులు, అప్పులు, వడ్డీలకు చేసే విదేశీ చెల్లింపులతో భారత మారకం నిల్వలు వేగంగా కరిగిపోనున్నాయి. ఈ పరిణామాలకు తోడు హెచ్చు ద్రవ్యోల్బణం రూపాయిని, దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువను మరింత పటిష్టం చేస్తామని.. ఎట్టిపరిస్థితుల్లోనూ పడనివ్వమని 2013 ఎన్నికల ప్రచార సమయంలో నరేంద్ర మోడీ చేసిన ప్రచార అర్భాటానికి.. వాస్తవ పరిస్థితులు అత్యంత భిన్నంగా ఉన్నాయి. మోడీ అధికారంలోకి రాకముందు డాలర్‌తో రూపాయి విలువ 60 దిగువన ఉంది. రానున్న రోజుల్లోనూ రూపాయి విలువ పతనాన్ని మోడీ ఆపలేరోమోనని ఇటీవలి పలు పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

# అమ్మాయిలూ 'గేమ్'ఛేంజర్లే




'గేమ్ అమ్మాయిలది కాదు, అబ్బాయిలదీ కాదు. స్టామి నాది' అని ఓ యాడ్‌లో అన్నట్టు సాధించాలనే పట్టుదల ఉండాలే కానీ ఆటకు లింగభేదం లేదు. ఇదే మన క్రీడాకారిణిలు మరోసారి రుజువు చేశారు. తాజాగా తొలి మహిళల అండర్-19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీలో మన అమ్మాయిలు అదరగొట్టి టైటిల్ సాధించారు. దేశం గర్వించేలా చేశారు. ఫైనల్లో 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించారు. 'అమ్మాయిలు సత్తా చాటేనా' అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ మన మహిళా క్రికెట్ టీమ్ రికార్డులు బద్దలు కొట్టింది. ఈ టీంలో తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలవడం మనకు మరింత గర్వకారణం. ఒక్క క్రికెట్‌లోనే కాదు అన్ని రకాల క్రీడల్లోనూ మన అమ్మాయిలు ఎప్పటికప్పుడు ఇండియా పరువు నిల బెడుతూనే ఉన్నారు. అంతర్జాతీయ పోటీల్లో దేశం పెట్టు కుంటున్న ఆశల భారాన్ని మహిళా క్రీడాకారులు మోస్తూనే ఉన్నారు. క్రికెట్, దానికి మించి రెజ్లింగ్, హాకీ, ఫుట్‌బాల్‌తో, బాక్సింగ్‌తో పాటు షూటింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఇలా ఏ విభాగంలో చూసినా ప్రస్తుతం పురుషులతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ మంది క్రీడాకారిణులు ఉన్నారు. గతంలో జరిగిన రియో ఒలింపిక్స్‌లో, టోక్యో ఒలింపిక్స్‌తో పాటు అనేక పోటీల్లో తమ శక్తిమేరకు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఇలా ఎన్ని పతకాలు సాధించినా మన పురుషాధిక్య సమాజంలో క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలంటే అమ్మాయి లకు ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. సంస్కృతి, సాంప్రదాయం పేరిట అవరోధాలు సృష్టిస్తూనే ఉన్నారు. దేశానికి పతకాల వర్షం కురిపిస్తున్న రెజ్లర్‌లపై లైంగిక దాడులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్ వంటి నేరస్తులను కాపాడుకునేందుకు తీవ్రంగా కృషి చేసిన చరిత్ర మన కాషాయ పాలకుది. ఇలాంటి ఎన్నో అడ్డంకులను ఎదిరించి అమ్మాయిలు కొందరు క్రీడా ప్రపంచంలోకి అడుగుపెట్టినా, సరైన సదుపాయాలు ఉండటం లేదు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయినా పురుషుల కంటే తామేమీ తక్కువ కాదంటున్నారు మన క్రీడా కారిణులు. రెండు దశాబ్దాల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోంది. ఇరవైయేండ్ల కిందట సిడ్నీ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌కు భారత్ 72 మంది క్రీడాకారులను పంపింది. అప్పుడే కరణం మల్లేశ్వరికి వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం వచ్చింది. ఆ ఒలింపిక్స్‌లో భారత్ సాధించింది ఆ ఒక్క పతకమే. ఇక రియో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌కు 15 విభాగాలకు చెందిన 117 మంది క్రీడాకారులు వెళ్లారు. అందులో 54 మంది మహిళలు ఉన్నారు. అప్పుడు కూడా రెండు పతకాలు మాత్రమే వచ్చాయి. అవీ మహిళలు సాధించినవే. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు రజతం, రెజ్లింగ్‌లో సాక్షి మాలిక్ కాంస్యం. అప్పటి నుండి నేటి 'ఖేలో ఇండియా' వరకు మహిళలు వివిధ క్రీడల్లో, అనేక విభాగాల్లో పతకాలు సాధిస్తూనే ఉన్నారు. ఇక నిరు పేద కుటుంబంలో పుట్టిన మేరికోమ్ పక్కింటి వారు పెట్టిన మాంసం తిని బాక్సింగ్‌లో రాణించి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టింది. లింగ సమానత్వం అత్యంత తక్కువగా ఉన్న హర్యానా లాంటి రాష్ట్రాల నుండి కూడా కొందరు ప్రముఖ మహిళా క్రీడాకారిణులు దేశానికి వన్నె తెస్తున్నారు. వారిలో గీతా ఫోగట్, బబితా ఫోగట్, వినేష్‌లు రెజ్లింగ్‌లో అంతర్జాతీయ పతకాలు సాధించారు. ఇటీవల ముంబయి, హైదరాబాద్ వంటి నగరాల నుంచి అనేక మంది మహిళా క్రీడాకారిణులు వెలుగులోకి వచ్చారు. పాఠశాల, జిల్లా స్థాయిలో పోటీలకు దిగుతున్నారు. అవకాశం వస్తే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంటున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఆర్థిక భారం అమ్మాయిలను వెంటాడుతోంది. క్రీడా రంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ కూడా నామమాత్రంగానే ఉంటోంది. ప్రభుత్వాలు కూడా పతకాలు సాధించిన క్రీడాకారులకే అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాయి. నైపుణ్యం ఉన్న వారిని ముందే గుర్తించి, తగిన శిక్షణ ఇవ్వడంలో మన ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవు తున్నాయనేది అందరూ అంగీకరించే వాస్తవం. దీని వల్ల పేద, గ్రామీణ క్రీడాకారిణులు నైపుణ్యం ఉన్నప్పటికీ కింది స్థాయిలోనే ఆగిపోతున్నారు. ఇక పూర్తిగా భద్రత కరువైన నేటి సమాజంలో ఆడపిల్లలను బయటకు పంపించాలంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. క్రీడల్లో అమ్మాయిల వెనకబాటుకు ఇది కూడా ఓ కారణం. అలాగే మెరుగైన శిక్షణ, పోషకాహారం వంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయి. కొన్ని చిన్న గ్రామాల్లో అయితే ఆటలపై అవగాహన ఉండడం లేదు. ఇక పోటీల గురించి ఎలా తెలుస్తుంది? కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల స్థాయి నుండే అమ్మాయిలను క్రీడల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తమదే అని ప్రభుత్వాలు గుర్తించాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడితే క్రీడాకారిణులు మరింత మంది ముందుకొచ్చే అవకాశం ఉంటుంది.

# చైనాను కవ్విస్తున్న అమెరికా!



డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు గడువు జనవరి 20వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అమెరికా ప్రభుత్వం చైనాను రెచ్చగొట్టేందుకు పూనుకుంది. ఒక వైపు పశ్చిమాసియాలో ఎమెన్ మీద దాడులకు దిగుతూ అవసరమైతే ఇరాన్ సంగతి చూస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ బెదిరింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు చైనాతో గిల్లికజ్జాలకు అమెరికా దిగింది. చైనా మిలిటరీ గురించి అతిశయోక్తులతో నివేదికలను రూపొందించి ఆ సాకుతో తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు పూనుకుంది. స్వంత చట్టం మేరకు తైవాన్‌లో ఇంధనం నింపుకొనే పేరుతో యుద్ధ విమానాల రాకపోకలకు రంగం సిద్ధం చేస్తున్నది. పక్కనే జపాన్, దక్షిణ కొరియాలో దాని సైనిక స్థావరాలు ఉండగా తైవాన్‌కు రావాలని చూడటం చైనా సహనాన్ని పరీక్షించటం తప్ప మరొకటి కాదు. ఈ పూర్వరంగంలోనే సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకొనే తమ సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దని చైనా బుధవారం నాడు హెచ్చరించింది. శాంతియుతంగా విలీనం కావాల్సిన తైవాన్ ప్రాంతాన్ని బెదిరింపులతో సంప్రదింపులకు వచ్చే విధంగా చైనా మిలిటరీని తీర్చిదిద్దుతున్నదని అమెరికా రక్షణశాఖ పెంటగన్ 2024నివేదికలో ఆరోపించింది. దాన్ని సాకుగా చూపి తైవాన్‌కు మరిన్ని ఆయుధాలు అందచేసేందుకు వేసిన ఎత్తుగడ ఇది. అమెరికా జాతీయ రక్షణ అధికార చట్టం ప్రకారం 2025 సంవత్సరంలో తైవాన్‌కు ఆయుధాలు అందించేందుకు గాను పెంటగన్ నివేదికలో చైనా ముప్పు అంటూ ప్రతికూల సమాచారాన్ని చొప్పించారని, తమ అంతర్గత వ్యవహారాల్లో మూడవ పక్ష జోక్యాన్ని సహించేది లేదని చైనా ప్రభుత్వంలోని తైవాన్ వ్యవహారాల శాఖ కార్యాలయం ప్రకటించింది. ప్రపంచంలో చైనా ఒకే ఒక్కటి ఉంది. తైవాన్ దానిలో భాగం. ఒకే చైనా అన్న అవగాహనను అంగీకరించిన అమెరికా ఆమేరకు తమతో కలసి గతంలో విడుదల చేసిన మూడు ప్రకటనలకు కట్టుబడి ఉండాలని చైనా డిమాండు. అమెరికా చర్యలు దాన్ని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం గురించి తప్పుడు సంకేతాలు పంపవద్దు, తైవాన్‌లో అధికారంలో ఉన్న పార్టీ అమెరికా అండచూసుకొని రెచ్చిపోతే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని, విలీన చారిత్రక క్రమాన్ని ఆపలేరని కూడా చైనా హెచ్చరించింది. మిలిటరీని చూపి చైనీయులు బెదిరిస్తున్నారని దానికి ప్రతిగా తైవాన్‌తో కుదుర్చుకున్న రవాణా సేవల ఒప్పందం మేరకు అమెరికా మిలిటరీ విమానాలకు ఇంధనాన్ని తైవాన్‌లో నింపాలని కొందరు అమెరికన్ మిలిటరీ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. అంటే అవసరం లేకపోయినా ఆ సాకుతో తైవాన్‌కు యుద్ధ విమానాల రాకపోకలను నిర్వహించాలని చెప్పటమే. అమెరికా నివేదికల్లో రాసుకున్నదాని ప్రకారం 2022, 23 సంవత్సరాలలో పదిహేను వందల చైనా మిలిటరీ విమానాలు తైవాన్ ప్రాంత గగనతలంలో తిరిగాయట! అదే విధంగా అమెరికా కూడా తైవాన్ స్వాతంత్ర్యం కోరుతున్నవారికి భరోసాగా విమానాలను నడపాలని బహిరంగంగా కోరుతున్నారు. అలా గనక చేస్తే దాన్ని తమ దేశ మిలిటరీ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంగా పరిగణిస్తామని చైనా స్పష్టం చేసింది. కమ్యూనిస్టుల నాయకత్వంలో 1949లో ఏర్పడిన జన చైనా పాలనలో తైవాన్ ఎన్నడూ లేదని కొందరు తప్పుదారి పట్టించే వాదనలు చేస్తున్నారు. 1945లోనే చైనా భద్రతా మండలి శాశ్వత సభ్యదేశంగా ఉంది. కమ్యూనిస్టుల తిరుగుబాటు సమయంలో తైవాన్‌లో తిష్టవేసిన చైనా ప్రభుత్వానికే 1970దశకం వరకు ఐరాసలో గుర్తింపు కొనసాగించారు. తరువాత కమ్యూనిస్టు చైనాను అసలైన ప్రతినిధిగా పరిగణించి తైవాన్ కూడా దానిలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించింది. అప్పటివరకు ప్రధాన భూభాగంతో సంబంధాలు లేవు గనుక పరస్పరం విశ్వాసం కల్పించి విలీన ప్రక్రియ జరపాలని నిర్ణయించారు. అయితే ఇన్ని దశాబ్దాలు గడచినా అలాంటి పరిస్థితి ఇంకా రాలేదంటూనే, మరోవైపు స్వతంత్ర తైవాన్ కోరుకొనే శక్తులను అమెరికా ఎగదోస్తున్నది. ఆయుధాలు ఇచ్చి తిరుగుబాటుకు సన్నద్ధం చేస్తున్నది. ఆ చర్యలను ఎప్పటికప్పుడు చైనా ఖండిస్తున్నది, శాంతియుతంగా విలీనానికి అనేక ప్రతిపాదనలు చేసింది. బ్రిటన్ పోర్చుగీసు కౌలు గడువు తీరిన తరువాత చైనాలో అంతర్భాగాలుగా మారిన హాంకాంగ్, మకావు దీవుల్లో మాదిరి తైవాన్‌లో కూడా 2049వరకు ఒకే దేశం రెండు వ్యవస్థలు ఉనికిలో ఉంటాయని చైనా చెబుతున్నది. శృతిమించి వేర్పాటుకు ప్రయత్నిస్తే అవసరమైతే బలప్రయోగం చేయాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేసింది. తైవాన్ సమస్యను అమెరికా తెగేదాకా లాగేందుకు చూస్తున్నది.

# తగ్గిన పులుల మరణాలు

గత ఏడాది మరణాలు 182.. ఈ ఏడాది 122 మరణాలు



న్యూఢిల్లీ: దేశంలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పులుల మరణాలు గణనీయంగా తగ్గాయని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ) వెల్లడించింది. పులుల సంరక్షణ చర్యలు పటిష్టం చేయడం, వణ్యప్రాణి చట్టాల కఠిన అమలు, అభయారణ్యాలలో వేటగాళ్ల కట్టడి చర్యల ఫలితంగా మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని పేర్కొంది. గత ఏడాదిలో మొత్తం మరణాల సంఖ్య 182గా ఉండగా, ఈ ఏడాది కేవలం 122 మరణాలే సంభవించినట్లు తెలిపింది. ఈ ఏడాది సంభవించిన మరణాల్లో అధికంగా మధ్యప్రదేశ్‌లో 44, తర్వాతి స్థానంలో మహారాష్ట్రలో 21 పులుల మరణాలు సంభవించాయి. తెలంగాణలో ఈ ఏడాది జనవరిలో కవ్వాల్ రిజర్వ్ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందినట్లు నివేదిక పేర్కొంది. దేశ వ్యాప్తంగా 2012 నుంచి 2024 డిసెంబర్ 25 వరకు దేశ వ్యాప్తంగా మొత్తంగా 1,366 పులులు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 2020లో 106, 2021లో 127, 2022లో 122, 2023లో 182 పులులు మరణించాయి. అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 355, మహారాష్ట్రంలో 261, కర్ణాటకలో 179 పులులు మరణించగా, ఆంధ్రప్రదేశ్‌లో 14, తెలంగాణలో 11 మరణాలు సంభవించాయి. వణ్యప్రాణి సంరక్షణ ప్రాంతాల పరిధిలో జరిగిన మరణాలు 50శాతం వరకు ఉండగా, వెలుపల జరిగిన మరణాలు 42 శాతంగా ఉండగా, మరో 8 శాతం వేటగాళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న సందర్భాలున్నాయి. ఆహారం, నీటి కోసం తమ భూభాగాలను విడిచిపెట్టి బయటికి రావడం, ఆహారం కోసం పులుల మధ్య ఘర్షణలు జరగడం, ఇతర జంతువులతోనే వేటకై పోటీ ఉండటంతో మరణాలు జరుగుతునట్లు నివేదిక తెలిపింది. అయితే గత ఏడాది ప్రాజెక్ట్ టైగర్‌లో బాగంగా గ్రీన్ కవర్ పెంచడం, బఫర్ జోన్‌లలో నిర్మాణాల కట్టడి, అటవీ భూముల బదలాయింపుల నిలుపుదల, వేటగాళ్లపై నిరంతర నిఘా, రాత్రి వేళల్లో సఫారీల నిలుపుదల, టైగర్ రిజర్వ్‌లో నిర్మాణ కార్యకలాపాల కట్టడి వంటి చర్యలతో పులుల మరణాలు తగ్గాయని అంచనా వేసింది.ు

## కజకిస్తాన్ విమాన ప్రమాదం..రష్యా కీలక ప్రకటన



మాస్కో:కజకిస్తాన్‌లో జరిగిన విమానప్రమాదానికి తామే కారణమని జరుగుతున్న ఊహాజనిత ప్రచారాన్ని రష్యా ఖండించింది. విమాన ప్రమాదంపై ఊహాగానాలు ఆపాలని కోరింది. ఈ మేరకు రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడారు. ప్రమాదంపై విచారణ పూర్తయ్యేదాకా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలడానికి రష్యా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థే కారణమన అజర్‌బైజాన్ మీడియాలో కథనాలు ప్రచురితమవడంపై రష్యా స్పందించింది. బుధవారం(డిసెంబర్ 25) అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి బయలుదేరిన విమానాన్ని పొగమంచు కారణంగా తొలుత కజకిస్తాన్‌లోని అక్తౌకు మళ్లించారు. ఇక్కడే విమానం కుప్పకూలింది. ప్రమాదానికి ముందు విమానం కాస్పియన్ సముద్రంపై కాసేపు ఎగిరింది. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న 67 మందిలో 29 మంది మాత్రమే ప్రాణాలతో బతికి బయటపడ్డారు.

## ‘ఆ కెనాల్‌పై చర్చ అనవసరం’ ట్రంప్‌కు పనామా అధ్యక్షుడి కౌంటర్



పనామాసిటీ:త్వరలో రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ పనామా కాలువను కొనేస్తానంటూ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ వ్యాఖ్యలపై పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తాజాగా స్పందించారు. అసలు ఈ అంశంపై ట్రంప్‌తో చర్చించాల్సిన అవసరమే లేదన్నారు. ఈమేరకు ములినో మీడియాతో మాట్లాడారు. కాలువ పనామేనియన్లకు చెందిందన్నారు. కెనాల్‌పై ఎవరితోనూ ఎలాంటి చర్చలు జరపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. అమెరికా వాణిజ్య నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలుచేస్తోందనే ట్రంప్ ఆరోపణలను ములినో ఖండించారు.అదేవిధంగా పనామా కెనాల్‌లో చైనా జోక్యం లేదన్నారు. కెనాల్ రుసుములు పబ్లిక్ అండ్ ఓపెన్ ప్రాసెస్ కింద అధ్యక్షుడు లేదా అడ్మినిస్ట్రేటర్ పాదర్శకంగా నిర్ణయిస్తారన్నారు.కాగా, ట్రంప్ ఇటీవల ఓ ర్యాలీలో మాట్లాడుతూ..అట్లాంటిక్, పసఫిక్ సముద్రాలను కలిపే పనామా కాలువను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అమెరికాకు చెందిన వాణిజ్య,నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని,వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆ కాలువను తిరిగి అప్పగించాలన్నారు. దీంతో పాటు డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని ట్రంప్ అన్నారు. ని

## కేటీఆర్‌కు ఊరట వద్దు ఫార్ములా- ఈ కేసులో ఏసీబీ కౌంటర్

హైదరాబాద్:ఫార్ములా-ఈ కార్ రేసుల కేసులో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) హైకోర్టులో శు



క్రవారం(డిసెంబర్27) కౌంటర్ ధాఖలు చేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఇచ్చిన ఊరట (నాట్ టు అరెస్ట్) ఆదేశాలను ఎత్తివేయాలని ఏసీబీ తన కౌంటర్‌లో కోర్టును కోరింది. ఏసీబీ వేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని కేటీఆర్ తరపు న్యాయవాదిని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారం(డిసెంబర్31)కి కోర్టు వాయిదా వేసింది. కాగా ఫార్ములా-ఈ కార్ రేసులో ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేయగాకే కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇటీవలే ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు కేటీఆర్‌ను ఈ కేసులో 31 దాకా అరెస్టు చేయవద్దని ఏసీబీకి ఆదేశాలిచ్చింది. 31న జరిగే విచారణలో ఏం జరగనుందనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది.

# బెళగావి దోవ చూపుతుందా?



ఎన్నికలొచ్చినప్పుడల్లా భంగపాటు రివాజైన కాంగ్రెస్‌కు ఈసారి ఢిల్లీ ఎన్నికలకు రెండు నెలల ముందే అవమానం ఎదురైంది. ‘ఇండియా’ కూటమి నుంచి ఆ పార్టీని తక్షణం సాగనంపాలని ఆప్ పిలుపునివ్వటం వర్తమాన రాజకీయాల్లో కాంగ్రెస్ దయనీయస్థితిని వెల్లడిస్తోంది. వాస్తవానికి పార్టీ అధ్యక్ష హోదాలో గాంధీ మహాత్ముడు బెల్గాం (ప్రస్తుతం బెళగావి) కాంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షత వహించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గురువారంనాడు రెండురోజుల శత వార్షిక వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతున్నాయి. సైద్ధాంతిక వైరుద్ధ్యాలతో పరస్పరం కలహించుకునే పక్షాలు ఒక దరి చేరి కూటమిగా చెప్పుకున్నంత మాత్రాన అవి కలిసి కాపురం చేస్తాయన్న నమ్మకం ఎవరికీ ఉండదు. అందువల్లేఇండియా కూటమికి ప్రారంభంలోనే పగుళ్లొచ్చాయి. కూటమిలో ఉంటాను గానీ బెంగాల్ వరకూ ఎవరికీ ఒక్కటంటే ఒక్క సీటివ్వనని తొలుతే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరకాలంలో ఆమె దూరం జరిగారు. ఢిల్లీ వరకూ ఆప్ సైతం ఇంచుమించు అదే వైఖరి తీసుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుకు అంగీకరించినా ఈ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు వెళ్తామన్నది. ఆప్, కాంగ్రెస్ పార్టీలు రెండూ అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఈలోగా ఆప్‌పై రాజకీయంగా పైచేయి సాధించటం కోసం కాంగ్రెస్ విరుచుకుపడుతోంది. తాము గెలిస్తే మహిళా సమ్మాన్ పేరుతో ఇప్పటికే ఇస్తున్న రూ. 1,000ని రూ. 2,100కు పెంచుతామని ఆప్ వాగ్దానం చేయడాన్ని కాంగ్రెస్ ప్రధానంగా తప్పుబడుతోంది. ఆప్ ఇస్తున్న సంక్షేమ హామీలు ప్రజలను మోసగించడమేనని, ఇది శిక్షార్హమైన నేరమని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై, ముఖ్యమంత్రి అతిశిపై కాంగ్రెస్ కేసులు పెట్టింది. ఆయన్ను జాతి వ్యతిరేకిగా అభివర్ణించింది. ఆప్ వైఫల్యాలపై శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేసినా ఇంతగా వైషమ్యాలు లేవు. బెళగావి సమావేశాల్లో కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయాలని పార్టీ భావిస్తోంది. అయితే దేనిపైనా తనకంటూ స్పష్టమైన వైఖరి లేకుండా గాలివాటుకు కొట్టుకుపోయే విధానాలను అవలంబించినంత కాలమూ ఇలాంటి కార్యాచరణలు ఎంతవరకూ సత్ఫలితాలిస్తాయన్నది సందే హమే. ఆర్నెల్లక్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుపెట్టుకున్న ఆప్‌పై ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం హఠాత్తుగా స్వరం మార్చి విమర్శలు లంకించుకోవటం వెనకున్న అంత రార్థాన్ని జనం గ్రహించలేరని కాంగ్రెస్ భావిస్తున్నదా అన్న సందేహం వస్తుంది. ఢిల్లీని వరసగా మూడు దఫాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ అక్కడ తనకెదురవుతున్న చేదు అనుభవాలకు కారణ మేమిటో లోతైన అధ్యయనం చేస్తే ఎంతో కొంత ఫలితం ఉంటుంది. దానికి బదులు బీజేపీ మాదిరే ఆప్‌పై విమర్శలు చేస్తే చాలన్నట్టు కాంగ్రెస్ పోకడ ఉంది. మూడు దశాబ్దాల క్రితం ఢిల్లీ కాంగ్రెస్ హెచ్‌కేఎల్ భగత్, జగదీష్ టైట్లర్ గ్రూపులుగా విడిపోయి అంతర్గత కలహాలతో సతమతమవుతున్న తరుణంలో దాదాపు బయటి వ్యక్తిగా ముద్రపడిన షీలా దీక్షిత్‌కు ఢిల్లీ పీసీసీ చీఫ్ పదవి అప్పగించారు. ఆ తర్వాతే అక్కడ కాంగ్రెస్ గట్టెక్కింది. ఇప్పుడు ఆ మాదిరి వ్యూహం ఉన్నట్టు కనబడదు. ఈసారి మౌలికస్థాయిలో పార్టీ పునర్నిర్మాణానికి నడుం బిగించామని, ఢిల్లీలో తమకు మంచిస్పందన ఉన్నదని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అదే నిజమైతే బస్తీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ముఖ్యంగా కాలుష్యంపై ఆ పార్టీ దృష్టి సారించాలి. పార్టీ అంతర్గత నిర్మాణం చక్క దిద్దుకోవాలి. కానీ జరుగుతున్నది వేరు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ పొరపాటే చేసింది. ఆ ఎన్నికల్లో ఆప్-కాంగ్రెస్ పొత్తు మెరుగైన ఫలితాలనిస్తుందని అందరూ భావించారు. కానీ అప్పటి పీసీసీ అధ్యక్షుడు అరవింద్ సింగ్ లవ్‌లీతోసహా కీలక నేతలు పార్టీ విజయావకాశాలను దెబ్బ తీశారన్నది విశ్లేషకుల అంచనా. అరవింద్ సింగ్ ఇప్పుడు బీజేపీలో చేరారు. పేరుకు ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్నా భాగస్వామ్య పక్షాల నుంచి కాంగ్రెస్‌కు సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జేడీ, ఎన్సీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ తదితర పక్షాలు కాంగ్రెస్ సామర్థ్యంపై సందేహం వ్యక్తం చేస్తున్నాయి. వీరితో ఆప్ సైతం గొంతు కలపటం కాంగ్రెస్ దయనీయ స్థితిని తెలియజేస్తున్నాయి. కార్యాచరణ మాట అటుంచి ముందు మిత్రులతో కలిసి ప్రయాణించలేని పరిస్థితులు ఎందుకేర్పడ్డాయో ఆత్మవిమర్శ చేసుకో వాల్సిన అవసరం కనబడుతోంది. ఒక విపక్షంగా ఎటూ సమస్యలు వచ్చిపడుతుంటాయి. కానీ తెచ్చిపెట్టుకుంటున్న సమస్యలు కోకొల్లలని ఆ పార్టీ గ్రహించలేకపోతున్నది. ఎంతసేపూ పార్టీ వైఫల్యాలకు స్థానికంగా ఉండే నేతలను వేలెత్తి చూపటం మినహా తమ వ్యవహార శైలి ఎలాఉంటున్నదన్న స్పృహ అగ్ర నాయకత్వానికి కరువైంది. స్థానికంగా పార్టీని బలోపేతం చేస్తున్న వారిని అనుమానదృక్కులతో చూడటం, చురుగ్గా పనిచేస్తున్నవారికి వ్యతిరేకంగా ముఠాలను ప్రోత్సహించటం, విశ్వాసపాత్రులనుకున్న నాయకులకే అంతా కట్టబెట్టడం ఇంకా తగ్గలేదు. హరియాణాలో ఓటమికి ఇలాంటి పోకడలు కూడా కారణం. ఇప్పుడు ఢిల్లీ పార్టీలో ఉన్న అంతర్గత లోటుపాట్లను సవరించి బలోపేతం చేయటంపై దృష్టి సారించక ఆప్‌పై ఆరోపణతో కాలక్షేపం చేయటం కాంగ్రెస్ బలహీనతను సూచిస్తుంది. బెళగావిలోనైనా ఆ పార్టీకి జ్ఞానోదయమవుతుందా?

# ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను మోడీ సర్కార్ నిర్వీర్యం

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తోంది. చాప కింద నీరులా అన్ని వ్యవస్థల్లోకి చొరబడి వాటిని తన గుప్పిట్లో పెట్టుకునే యత్నాలను ముమ్మరంగా చేస్తూనే ఉంది. అందుకు సామ, దాన, భేద, దండోపాయాలను సైతం ప్రయోగిస్తోంది. జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ)ను నిర్వీర్యం చేయడానికి కావలసిన ఏర్పాట్లన్నీ మోడీ ప్రభుత్వం చేస్తూనే ఉంది. ఎన్‌హెచ్‌ఆర్సీ ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి ఖాళీగా ఉంది. ఇప్పటికైనా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.రాజసుబ్రహ్మణ్యంను చైర్మన్‌గా నియమిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో టెక్నికల్‌గా నియామక ప్రకియ పూర్తి అయి ఉండవచ్చు. కానీ నియామక పద్ధతి తీవ్ర వివాదమై కూర్చుంది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత ఏకాభిప్రాయంతో నియమాకాలు చేపట్టడానికి ప్రధానమంత్రి నేతృత్వంలో రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలతో ఒక కమిటీ ఉంది. ఉభయసభల్లో ప్రతిపక్ష నాయకులు సూచించిన పేర్లు కనీసం పరిశీలనకు కూడా నోచుకోలేదు. ప్రభుత్వ ఎంపిక విధానాన్ని తప్పుపడుతూ ఖర్గే, రాహుల్ గాంధీ కమిటీ నిర్ణయాన్ని ఆక్షేపిస్తూ అసమ్మతి పత్రం అందజేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వ్యవస్థలన్నింటినీ కేంద్ర ప్రభుత్వానికి దాసోహ సంస్థలుగా మార్చేశారు. కనక అవన్నీ జీ హుజూర్ సంస్థలుగా తయారయ్యాయి. అంతర్జాతీయంగా భారత మానవ హక్కుల సంఘానికి గుర్తింపే కరువైపోయింది. ఈ గుర్తింపు ఇవ్వడానికి అంతర్జాతీయ కమిటీ అంగీకరించడంలేదు. గ్లోబల్ అలయన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇన్స్టిట్యూషన్స్ భారత జాతీయ మానవ హక్కుల సంఘాన్ని గుర్తించాలి. కానీ గత ఏడాదిగా ఈ గుర్తింపు ఇవ్వడాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. ఈ సంఘంలో స్త్రీ పురుషులు ఉండవలసిన రీతిలో లేకపోవడం, బహుళత్వానికి తావివ్వకపోవడంతో, ప్రభుత్వ జోక్యం లేకుండా మానవ హక్కుల సంఘం స్వతంత్రంగా పనిచేయడానికి వీలు లేకపోవడం సహా అనేక కారణాలను అంతర్జాతీయ వ్యవస్థ ఎత్తి చూపింది. ఈ లోపాన్ని సరిదిద్దుకోవాల్సిన మోడీ ప్రభుత్వం వాటిని తోసిరాజని ప్రతిపక్షాల ప్రతినిధులు సూచించిన పేర్లను బుట్టదాఖలు చేస్తూ ప్రియాంక్ కానుంగో, డా.జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగిలను సభ్యులుగా నియమించింది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో మన మానవ హక్కుల కమిషన్ మీద విశ్వాసం నానాటికీ దిగజారుతోంది. మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సవ్యమైన దర్యాప్తు చేసి,



దోషులను కనీసం అభిశంసించి మానవ హక్కులకు భంగం కలగకుండా చూసే వ్యవస్థ కాదు వీరికి కావాల్సింది. తమ ప్రభుత్వం ఎంతగా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినా ప్రభుత్వ అనుకూల నివేదికలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న వ్యవస్థ కావాలి వారికి. అలాంటప్పుడు ఎంపిక విధానం కడిగిన ముత్యంలా ఉంటుందనుకోవడం భ్రమే. జాతీయ మానవ హక్కుల కమిషన్ పని తీరును వేలెత్తి చూపుతూ కనీసం 16 మానవ హక్కుల సంఘాలు అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. అయినా ప్రభుత్వం తన తీరు మార్చుకోలేదు. దళితులు, గిరిజనులు, మైనార్టీల విషయంలో మోడీ ప్రభుత్వ వైఖరి ఇసుమంత కూడా మారడం లేదు. మానవ హక్కుల కోసం పాటుపడే వారిని కేంద్ర ప్రభుత్వం వెంటాడుతూనే ఉంటుంది. మానవ హక్కుల కమిషన్ సిఫార్సులను అంగీకరించే తత్వం కూడా ఈ ప్రభుత్వానికి లేదు. భిన్న అభిప్రాయాలు, భిన్నమైన నమ్మకాలు, విభిన్నమైన సంప్రదాయాల సమ్మేళనం భారతదేశం. ఎవరి అభిప్రాయాన్నయినా వ్యక్తపరచుకునేందుకు హక్కును కలిపిస్తున్న రాజ్యాంగమున్న దేశం మనది. మరిప్పుడు ఏమైందీ ఆలోచనలకు? కారుమబ్బులేవో కమ్మేస్తున్నాయి క్రమంగా చీకటి తలుపులేవో తెరుచుకుంటున్నాయి! భిన్న అభిప్రాయాలపై దౌర్జన్య కోరలేవో దాడులకు తెగబడుతున్నాయి. ఆలోచనల్లో అంధత్వం తాండవిస్తోంది. సహన పూరిత సహజీవన దృశ్యం అదృశ్యమవుతోంది. డెబ్బయి ఐదేండ్లుగా నిలుపుకున్న విలువలు నిలువునా ధ్వంసమవుతున్న చిత్రం ప్రత్యక్షమవుతోంది. ఈ తరుణంలో మోడీ నియమించిన మానవ హక్కుల కమిషన్ ప్రజల హక్కులను ఏమేరకు కాపాడగలుతుంది? కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వారంతా దేశద్రోహులుగా, జాతి వ్యతిరేకులుగా ముద్ర వేస్తూ సామాజిక కార్యకర్తలను, రచయితలను, ప్రతిపక్ష నేతలను జైలు పాలుచేస్తున్నారు. ఒక్క సత్యవాక్కు విన్నా ఉలికిపాటుకు గురవుతున్న మోడీ సర్కార్ నిర్ణయాలను జీ హుజూర్ సంస్థగా మారిన ఎన్‌హెచ్‌ఆర్సీ అసలు ప్రశ్నించగలదా? వ్యవస్థల స్వతంత్రతకు సంకెళ్లు వేసి, డెమోక్రసీని నమోక్రసీగా మార్చజూస్తున్న కుతంత్రాల కాలంలో ప్రశ్నించి తను మనుగడ సాధించగలదా? ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన వ్యవస్థలన్నీ అధికారంలో ఉన్నవారి విధేయులే వాటి అధినేతలుగా ఎంపికవుతుంటే అది కేవలం ఓ జేబు సంస్థగా మారిపోయిందనడానికి ఇంతకంటే ఉదాహరణలేమి కావాలి?

# ఒరిజినల్ ఫైల్స్ సమర్పించండి



న్యూఢిల్లీ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో జరిగిన రూ.35,000 కోట్ల కుంభకోణానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, బీహెచ్‌ఈఎల్ సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిందిగా ఐదు సంవత్సరాల క్రితమే తెలంగాణ ప్రభుత్వం, బీహెచ్‌ఈఎల్, మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ (ఎంఈఐఎల్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఈ నెల 18న రాష్ట్ర ప్రభుత్వానికి, బీహెచ్‌ఈఎల్‌కు ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ‘అంచనాల తయారీకి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను తెలంగాణ ప్రభుత్వం సమర్పించాలి. ఎంఈఐఎల్‌తో కుదుర్చుకున్న ఉమ్మడి భాగస్వామ్య ఒప్పందానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను బీహెచ్‌ఈఎల్ అందజేయాలి’ అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బీహెచ్‌ఈఎల్ తయారు చేసి సరఫరా చేసిన పరికరాలు, ప్రాజెక్టుకు సంబంధించి అందుకున్న సొమ్ము వివరాలు కూడా అందజేయాలని ఆ సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. ఎత్తిపోతల పథకంలో జరిగిన కుంభకోణంపై వచ్చిన ఆరోపణలను సీబీఐతో విచారణ జరిపించాలంటూ మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో తోసిపుచ్చింది. దీనిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ నాగం జనార్ధన రెడ్డి 2017లో బీజేపీలో ఉన్నారు. ఆ సమయంలో ఆయన హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. బీహెచ్‌ఈఎల్, ఎంఈఐఎల్ సంస్థల ఉమ్మడి భాగస్వామ్యానికి కాంట్రాక్ట్ ఇవ్వడాన్ని ఆయన తన పిటిషన్‌లో సవాలు చేశారు. ఈ కాంట్రాక్ట్ కారణంగా రాష్ట్ర ఖజానాకు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వచ్చిందని ఆరోపించారు. ప్రాజెక్టులో ఉపయోగించిన యంత్ర పరికరాల విలువను రూ.5,960 కోట్ల నుండి రూ.8,386 కోట్లకు సవరించారని ఆయన తెలిపారు. నాగం ఆ తర్వాత బీజేపీకి రాజీనామా చేసి అప్పటి అధికార బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవలి కాలంలో ఎంఈఐఎల్ పత్రికల పతాక శీర్షికలకు ఎక్కింది. ఎన్నికల బాండ్ల రూపంలో అత్యధిక మొత్తంలో విరాళాలు అందించిన సంస్థల జాబితాలో మేఘా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నికల బాండ్ల పేరిట వివిధ రాజకీయ పార్టీలకు వ్యక్తులు, సంస్థలు అందించిన విరాళాల వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో వారి పేర్లు బయటికి వచ్చాయి. కాగా నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చివరిసారిగా 2022 ఆగస్ట్ 25న విచారణ జరిపింది. పిటిషన్‌ను అనుమతించవద్దంటూ ప్రతివాదులు రెండు ప్రాథమిక అభ్యంతరాలు లేవనెత్తారు. నాగం న్యాయవాది నేహా రథి ‘ది ప్రింట్’ పోర్టల్ ప్రతినిధితో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇరు పక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్నదని, అనంతరం ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని ఆదేశించిందని తెలిపారు. నాగం తన పిటిషన్‌లో ఇచ్చిన వివరాల ప్రకారం ఎత్తిపోతల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం 2014న ఆర్డర్ జారీ చేసింది. ప్రాజెక్టుకు సంబంధించి సవివరమైన నివేదికను సమర్పించే బాధ్యతను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)కి అప్పగించింది. 2015 డిసెంబరులో ఈ సంస్థ నివేదిక అందజేసింది. ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు దశలకూ యంత్ర పరికరాల నిమిత్తం రూ.5,960.79 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసింది. అయితే సరైన పద్ధతులు, నిబంధనలు పాటించకుండా ఈ మొత్తాన్ని చట్టవిరుద్ధంగా రూ.8,386.86 కోట్లకు సవరించారని, దీంతో ప్రభుత్వానికి రూ.2,426.07 కోట్ల నష్టం వచ్చిందని నాగం ఆరోపించారు. ఈఎస్‌సీఐ అంచనాలు అందిన రోజల వ్యవధిలోనే అంచనాలను పెంచారని, ఆ తర్వాత సాంకేతిక అనుమతులు మంజూరు చేశారని వివరించారు. ‘ఎలాంటి పరిశీలన జరపకుండా అంచనాలను పెంచారని, ఈ విషయంలో తొందరపాటు ప్రదర్శించారని ఆర్‌టీఐ ద్వారా ఫిర్యాదుదారుకు అందిన సమాచారం చెబుతోంది’ అని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీలులో నాగం వివరించారు. నాగం అప్పీలు ప్రతి ‘ది ప్రింట్’కు అందుబాటులోకి వచ్చింది. యంత్ర పరికరాల ఏర్పాటుకు సంబంధించిన రేట్లను నిర్ణయించడానికి అశాస్త్రీయ పద్ధతిని అనుసరించారని, దానికి బదులు జాతీయంగా, అంతర్జాతీయంగా కొటేషన్లు ఆహ్వానించి ఉండాల్సిందని నాగం అభిప్రాయపడ్డారు. ఎంఈఐఎల్, బీహెచ్‌ఈఎల్ మధ్య కుదిరిన ఉమ్మడి భాగస్వామ్య ఒప్పందంలో ఉన్న లోపాలను ఆయన తన పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రైవేటు కంపెనీకి లబ్ధి చేకూర్చే ఉద్దేశంతోనే ఒప్పందాన్ని రూపొందించారని ఆరోపించారు. కేటాయించిన పనితో పోలిస్తే మేఘా కంపెనీకి అధిక చెల్లింపులు జరిపారని నాగం ఎత్తిచూపారు.